www.trinetnews.com
# త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 35 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు శనివారం సెప్టెంబర్ 12,2026 పేజీలు:12 వెల.10/-

కొల్హాపూర్ వెళ్లినా 'మాధురి' బాధ్యత కొనసాగుతుంది: వంతారా



2లో

# "జెన్‌జీ కాదు.. జెన్ ఆల్ఫా, బీటాపై ఆలోచిస్తున్నా"

- దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంది
- ప్రపంచంలో అత్యుత్తమ విద్యా విధానాలు తీసుకొస్తాం
- విద్యా బడ్జెట్ రూ.27,663 కోట్లకు పెంపు
- 11 వేల టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
- 55 రోజుల్లో 10,600 మందికి నియామక పత్రాలు
- "పేదరికంలో పుట్టా.. ప్రభుత్వ స్కూళ్లలోనే చదివా"
- బీఆర్ఎస్‌పై రేవంత్ తీవ్ర విమర్శలు



హైదరాబాద్:
అందరూ జెన్ జీ గురించి ఆలోచిస్తే.. తాను మాత్రం జెన్ ఆల్ఫా, జెన్ బీటా గురించి ఆలోచిస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశం భవిష్యత్ తరగతి గదుల్లో ఉందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నట్లు చెప్పారు. ప్రపంచంలోనే ఉత్తమ విద్యా విధానాలను రాష్ట్రానికి తీసుకొస్తున్నామన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యకు రూ.18,955 కోట్లు కేటాయిస్తే.. 2025-26లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.23,729 కోట్లు, 2026-27లో రూ.27,663 కోట్లు కేటాయించిందని తెలిపారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా విద్యాశాఖపై జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు. "బడ్జెట్‌లో విద్యకు 15శాతం కేటాయించాలనేదే నా లక్ష్యం. పేదలకు మేలు జరగాలనే కీలకమైన విద్యాశాఖను నా వద్ద ఉంచుకున్నా. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు 28,163 ఉన్నాయి. 28.77 లక్షల మంది విద్యార్థులు అందులో చదువుతున్నారు. ఈ మూడేళ్లలో విద్యాశాఖపై రూ.7,554 కోట్లు అదనంగా ఖర్చు పెట్టాం. విద్యా హక్కు చట్టం ప్రకారం 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలి. కానీ, తెలంగాణలో మాత్రం 17 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చాం. 55 రోజుల్లో 10,600 మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేశాం. ఏ చిన్న ఆరోపణ కూడా లేకుండా డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేశాం. 10ఏళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ 7,857 మంది టీచర్లను నియమించింది. తెలంగాణకు పటేదార్ అని చెప్పుకొనే ఒకాయన గుంటూరులో చదువుకున్నారు. పటేదార్‌తో కొట్లాడే సోదరీమణి పిల్లలూ అమెరికాలో చదువుతారు. గుంటూరులో చదివిన ఆయన బంట్రోతు ఉద్యోగానికి కూడా పనికిరాడు. ఆయన్ని మన నెత్తిన పెట్టారు. నేను పేదరికంలో పుట్టాను.. ప్రభుత్వ స్కూళ్లలో చదివాను. ఆయనకు ఇంగ్లీస్ వస్తుందని నేను అసూయపడుతున్నానని అంటున్నారు. ఆయన్ను చూసి అసూయపడేవాళ్లు లేరు.. అసహ్యించుకునేవారే ఉన్నారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.



# పుతిన్‌కు 'తిరుక్కురళ్' కానుకగా మోదీ

- రష్యన్ భాషలోకి అనువదించిన ప్రతిని అందజేత
- ప్రాచీన తమిళ సాహిత్యంలో ప్రసిద్ధ గ్రంథం
- తిరుక్కురళ్‌లో 1,330 ద్విపదలు
- నైతికత, ప్రేమ, సుపరిపాలనపై బోధనలు
- పాలన, న్యాయం, వ్యవసాయం, పన్నులపై ప్రస్తావన
- 2--2.5 వేల ఏళ్ల నాటి అమూల్య గ్రంథంగా గుర్తింపు

బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సు కోసం భారత్‌కు విచ్చేసిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. భారత్ మండపానికి చేరుకున్న పుతిన్‌కు స్వాగతం పలికిన మోదీ.. ఓ పుస్తకాన్ని కానుకగా అందించారు. అదే ప్రముఖ కవి తిరువళ్లూర్ రచనా గ్రంథం తిరుక్కురళ్ . రష్యన్ భాషలోకి అనువదించిన ప్రతిని పుతిన్‌కు మోదీ అందజేశారు.

**ఏమిటీ తిరుక్కురళ్..?**
ప్రాచీన తమిళ సాహిత్యంలో అత్యంత ప్రసిద్ధి చెందిన రచనలలో తిరుక్కురళ్ ఒకటి. ఇందులో నైతికత, ప్రేమ, మంచితనం, సుపరిపాలన, సంపద, మనిషి ప్రవర్తన వంటి అనేక రకాల అంశాలతో కూడిన 1330 ద్విపదలు ఉన్నాయి. దీనిని మొత్తం 133 అధ్యయాలుగా విభజించగా.. ఒక్కోదాంట్లో పది ద్విపదలు ఉన్నాయి. ఓ వ్యక్తి ప్రవర్తన ఎలా ఉండాలి? ఇతరులతో ఎలా వ్యవహరించాలి అనే విషయాలు మొదలుకొని.. జీవితం, మరణం, వాటిమధ్య ఇమిడి ఉన్న అనేక విషయాలను ఇందులో ప్రస్తావించారు. మొత్తంగా మానవ అస్తిత్వానికి సంబంధించిన ప్రశ్నలను లేవనెత్తుతూ నీతి వాక్యాలు రాశారు. కేవలం ఇవే కాకుండా పాలకులు, న్యాయం, వ్యవసాయం, పన్నులు, ప్రభుత్వాల గురించి పేర్కొన్నారు. దాదాపు 2వేల నుంచి రెండున్నర వేల సంవత్సరాల క్రితం తిరువళ్లూర్ రాసినట్లుగా భావించే ఈ అమూల్య గ్రంథాన్ని అర్థవంతమైన, నైతిక జీవితాన్ని గడపడానికి ఓ మార్గదర్శిగా అభివర్ణిస్తుంటారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ ప్రచురించిన ఈ రష్యన్ అనువాద గ్రంథాన్నే పుతిన్‌కు మోదీ అందించడం విశేషం.

2లో




## గణేశ్ ఉత్సవాలు.. ఖైరతాబాద్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్:
వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. బడా గణేశ్ దర్శనానికి వచ్చే వాహనదారులు గమనించాలని కోరారు. సెప్టెంబర్ 12 నుంచి 24 వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. రోజూ ఉదయం 11 నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని తెలిపారు.

2లో



## మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్:
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో కీలక పరిణామం చోటు



## 22-ఏ నిబంధన కాదు.. భారీ భూ కుంభకోణం

- సురేఖ బర్తరఫ్‌కు 22-ఏ వివాదమే కారణం
- రేవంత్‌దే భూ కుంభకోణానికి ప్రధాన సూత్రధారి
- సీఎం భవిష్యత్తులో రాజీనామా చేయాల్సిందే
- కాంగ్రెస్ నేతలు సామాన్యుల భూములను టార్గెట్ చేస్తున్నారు
- రియల్ ఎస్టేట్, భూ ఆక్రమణలే ప్రభుత్వ లక్ష్యం
- బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

2లో..

హైదరాబాద్:
మాజీ మంత్రి కొండా సురేఖ కేబినెట్ బర్తరఫ్, రాష్ట్రంలో వివాదాస్పదంగా మారిన 22-ఏ నిబంధన అంశాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రాష్ట్రంలో అమలవుతున్న 22-ఏ నిబంధన కేవలం ఒక ఆంక్ష మాత్రమే కాదని, కోటి ఎకరాల భూమిని మాయం చేసే ఒక పెద్ద మహా కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు.

## త్వరలోనే పాలిటెక్నిక్ విద్యార్థులకు గుడ్‌న్యూస్: మంత్రి వివేక్



2లో..

## మా జుట్టు, చీర పట్టుకొని లాగారు

- "మగ పోలీసులు సైతం దాడి చేశారు"
- 500 మంది పోలీసులతో అణిచివేత
- "మహిళలుగా మాకు తీవ్ర అవమానం"
- "దాడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు"
- "మాపైనే కేసులు పెట్టడం దారుణం"
- సీఎం రేవంత్ వెంటనే క్షమాపణ చెప్పాలి
- ఘటనపై సమగ్ర విచారణ జరపాలి



అసెంబ్లీలో ప్రజల కోసం కొట్లాడితే తమపై దాడి చేశారని 500 మంది పోలీసులతో అణిచివేత చేశారని జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌కు ఎదుట ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

2లో..

## "22ఏ పొరపాటు కాదు.. దురుద్దేశంతో చేసిన దుర్మార్గం"

- భూ భారతి పేరుతో భూహారతి
- "ప్రజల ఆస్తులను వెంటనే 22ఏ నుంచి తొలగించాలి"
- 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ భూములపై కన్ను
- "హైడ్రాకు బడాబాబులు కనిపించరు.. పేదలపైనే ప్రతాపం"
- పొంగులేటి రాజీనామా చేయాలి
- 30% కమీషన్ వ్యవహారంపై జ్యుడీషియల్ విచారణ
- "22ఏపై పోరాటం కొనసాగిస్తాం"

హైదరాబాద్:
దశాబ్దాల క్రితం లేఅవుట్లయిన భూములు నిషేధ జాబితాలోకి వెళ్లాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. భూ భారతి పేరిట భూహారతికి పాల్పడుతున్నారని విమర్శించారు.



మిగతాది 2లో



2లో

## ఆర్మీ ఆయుధాలను గుంత తీసి పాతిపెట్టిన హవల్దార్.. వివరాలు వెల్లడించిన డీజీపీ

హైదరాబాద్:
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆర్మీ ఆయుధాల చోరీ కేసు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు.



2లో..

## కడియం, మంత్రులపై అక్బరుద్దీన్ సెటైర్లు..

- 20కి పైగా ప్రశ్నలు.. కడియం అసహనం
- "మంత్రులు గొప్ప చదువులు చదివారు"
- "నా ప్రశ్నలకు సమాధానం చెప్పలేరా?"
- "నేను 12వ తరగతి పాస్ అయ్యా"
- అక్బర్ కౌంటర్‌తో సభలో నవ్వులు
- మంత్రులపై అక్బర్‌దే స్ట్రాంగ్ కౌంటర్

## "రాష్ట్రంలో 30% కమిషన్ ప్రభుత్వం"

- సీఎం, రెవెన్యూ మంత్రిపై భూదోపిడీ ఆరోపణలు
- 22ఏతో లక్షలాది మంది తీవ్ర ఇబ్బందులు
- "మంత్రులు దండుపాళ్యం ముఠాల్లా తయారయ్యారు"
- మూసీ పేరుతో వేల ఎకరాలు దోపిడీ చేస్తున్నారన్న కేటీఆర్
- "ప్రతి స్కీమ్ వెనుక ఓ స్కామ్"
- గిరిజన, అసైన్డ్ భూములు మాయమవుతున్నాయని ఆరోపణ
- 22ఏ బాధితులకు బీఆర్ఎస్ అండ

హైదరాబాద్:
సీఎం రేవంత్, రెవెన్యూ మంత్రి కలసి భూదోపిడికి తెగబడుతున్నారని రాష్ట్రంలో గిరిజనుల, అసైన్డ్ భూములు మాయమవుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భూముల వివాదంతోనే మంత్రిని బర్తరఫ్ చేశారన్నారు. రాష్ట్రంలో 30 శాతం కమిషన్ ప్రభుత్వం నడుస్తుందని. సీఎం సొంత నియోజకవర్గంలో భూముల కోసం గిరిజనులపై దాడి చేశారన్నారు. ఈ రోజు శుక్రవారం బీఆర్ఎస్ భవన్‌లో 22ఏ బాధితులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.



2లో

# కడియం, మంత్రులపై అక్బరుద్దీన్ సెటైర్లు..

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ అసెంబ్లీలో క్వశ్చన్ అవర్ సందర్భంగా ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ, ప్యానెల్ స్పీకర్ కడియం శ్రీహరి మధ్య ఆసక్తికర వ్యాఖ్యలు చోటుచేసుకున్నాయి. అక్బరుద్దీన్ వరుసగా 20కి పైగా ప్రశ్నలు అడగడంపై కడియం శ్రీహరి అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో, అక్బరుద్దీన్.. మంత్రులపై సెటైర్లు వేశారు.

అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా..'క్వశ్చన్ అవర్‌లో ఇన్ని ప్రశ్నలు అడగడం ఏంటి? 20కి పైగా ప్రశ్నలు అడిగితే ఏ మంత్రి ఏ సమాచారాన్ని చెప్పాలి?' అంటూ కడియం శ్రీహరి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్బరుద్దీన్ తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. అనంతరం, అక్బరుద్దీన్..'మంత్రులు చాలా గొప్ప గొప్ప చదువులు చదివారు.. వాళ్లు అన్నింటికీ సమాధానం చెబుతారు' అంటూ వ్యాఖ్యానించారు. అంతటితో ఆగకుండా.. 'నేను కేవలం 12వ తరగతి పాస్ అయ్యాను.. నేను అడిగే ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పలేరా?' అంటూ సెటైర్ వేశారు. అక్బరుద్దీన్ వ్యాఖ్యలతో సభలో ఆసక్తికర వాతావరణం నెలకొంది. ఇటీవలి అసెంబ్లీ సమావేశాల్లోనూ ఆయన సభా నిబంధనలు, అధికార-విపక్షాలకు వర్తించే రూల్స్‌పై ప్రశ్నలు లేవనెత్తిన విషయం తెలిసిందే.

ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో కంపెనీలకు కేటాయించిన భూముల వినియోగంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. కంపెనీల పేరుతో భూములు తీసుకుని వాటిని రియల్ ఎస్టేట్ కార్యకలాపాలకు ఉపయోగిస్తున్న సంస్థలపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి పెట్టాలని కోరారు. కంపెనీలకు భూములు కేటాయించే సమయంలో స్పష్టమైన ఆంక్షలు, నిబంధనలు ఉండాలని సూచించారు.

టెక్ మహీంద్రా వంటి సాఫ్ట్‌వేర్ రంగ దిగ్గజాలు హైదరాబాద్‌కు వస్తున్నప్పటికీ.. ఇక్కడ వ్యాపార అవకాశాలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆసక్తి చూపుతున్న కంపెనీలను రాష్ట్రానికి రప్పించి ప్రోత్సహించాలని, తద్వారా పెట్టుబడులు పెరగడంతో పాటు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుందని చెప్పారు. కంపెనీలకు ఇచ్చిన భూములు కేవలం రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకు కాకుండా.. పరిశ్రమలు, ఐటీ కార్యకలాపాలు, ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడేలా చూడాలని దానం నాగేందర్ సూచించారు. ఈ అంశంపై ఐటీ మంత్రి ప్రత్యేకంగా దృష్టి

# మా జుట్టు, చీర పట్టుకొని లాగారు.. ఛైర్‌పర్సన్‌తో సబితా

మొదటిపేజీ తరువాయి

కమిషన్ ఛైర్ పర్సన్ విజయ రహత్కర్‌ను ఈ రోజు శుక్రవారం ఆమె కలిశారు. అసెంబ్లీ ఆవరణలో మగ పోలీసులు సైతం తమపై భౌతిక దాడులకు తెగపడ్డారని జుట్టు, చీర పట్టి లాగారని ఛైర్ పర్సన్ ఎదుట సబితా ఆవేదన వ్యక్తం చేశారు.

ఆమె మట్లాడుతూ.. పోలీసులు దుశ్శాసన పర్వాన్ని తలపించారు. ద్రౌపదికి జరిగిన అవమానమే మాకు జరిగింది. కౌరవ సభలో జరిగిన తరహాలోని తెలంగాణ అసెంబ్లీ వద్ద జరిగింది .ఒక కుట్ర ప్రకారమే మా పై దాడులు జరిగాయి. అసెంబ్లీకి వెళ్తుంటే యుద్ధ వాతావరణం సృష్టించారు. మేము లేవనెత్తుతున్న సమస్యల పైన మాది అరణ్య రోదన గా మారింది. ముఖ్యమంత్రి, శాసనసభ స్పీకర్ మాపై జరిగిన దాడులపై కనీసం స్పందించలేదని ఛైర్‌పర్సన్ ఎదుట వాపోయారు. మమ్మల్ని అపమని అధికారం వారికి ఎవరిచ్చారని ప్రభుత్వం శిఖండి రాజకీయాలు చేస్తోందని మహిళా పోలీసులను ముందుపెట్టి శిఖండి రాజకీయాలు చేశారని మహిళలుగా మాకు అవమానం చేసి, గాయపరిచి తిరిగి మా పైన కేసులు పెట్టారు. మాకు న్యాయం చేయాలని మహిళా కమిషనర్‌కు ఫిర్యాదు చేశామని మా ఎమ్మెల్యేల పైన లైంగిక వేధింపుల కేసులు పెట్టడం దారుణమన్నారు.స్పీకర్‌ని తాము అవమానపరచలేదని స్పీకర్ ని దూషించిన దూషించకపోయిన విచారం వ్యక్తం చేయాలని కేసీఆర్ ఆదేశించారు.

కేసీఆర్ ఇంటి ముందు చావు డప్పు కొట్టడం ఏం సంస్కారమని కేసిఆర్ చావు కోరుతున్న ఎమ్మెల్యేల పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. మా ఆవేదన చెప్పుకునే అవకాశం లేకుండా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని మా పై జరిగిన దాడికి కనీసం ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం అన్యాయమన్నారు. తెలంగాణ మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పి విచారణ చేయించాలని సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

## గణేశ్ ఉత్సవాలు.. ఖైరతాబాద్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి

రద్దీ ఉన్న ప్రాంతాలను కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు.

**వాహనాల మళ్లింపులు ఇలా..**

పాత పీఎస్ సైఫాబాద్ నుంచి బడా గణేశ్ వైపు వచ్చే వాహనాలు ఇక్బాల్ మినార్ వైపు మళ్లింపు

ఇక్బాల్ మినార్ నుంచి ఐమ్యాక్స్ వైపు వెళ్లే వాహనాలు సెక్రటేరియట్ ఎక్స్ రోడ్డు వైపు..

నెక్లెస్ రోటరీ నుంచి మింట్ కాంపౌండ్ వైపు వెళ్లే వాహనాలు సెక్రటేరియట్ జంక్షన్, ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు మళ్లింపు

నిరంకారి నుంచి ఖైరతాబాద్ రైల్వే గేట్ వైపు వెళ్లే వాహనాలు పాత పీఎస్ సైఫాబాద్ జంక్షన్ వైపు..

పార్కింగ్ ప్రాంతాలు..

ఖైరతాబాద్ బడా గణేశ్ దర్శనానికి వచ్చే భక్తుల కోసం పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. రేస్ కోర్స్ రోడ్, ఎన్టీఆర్ ఘాట్, ఐమ్యాక్స్ పక్కన హెచ్ఎండీఏ పార్కింగ్, ఐమ్యాక్స్ ఎదురుగా ఖాళీ స్థలంలో పార్కింగ్ చేసుకోవచ్చన్నారు. ఖైరతాబాద్ జంక్షన్ వైపు నుంచి వచ్చే భక్తులు విశ్వేశ్వరయ్య భవన్ వద్ద వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర ట్రాఫిక్ సహాయం కోసం 90102 03626 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

## కొల్హాపూర్ వెళ్లినా 'మాధురి' బాధ్యత కొనసాగుతుంది: వంతారా



మొదటిపేజీ తరువాయి

కొల్హాపూర్‌లో అందరూ 'మహాదేవి'గా పిలుచుకునే మాధురి అనే ఏనుగు పట్ల తమ బాధ్యత ముమ్ముందు కొనసాగుతుందని వంతారా సంరక్షణ కేంద్రం స్పష్టంచేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ ఆదేశాల మేరకు మాధురి తిరిగి కొల్హాపూర్‌కు వెళుతున్న నేపథ్యంలో ఓ ప్రకటన విడుదల చేసింది. మాధురి వంతారా వీడినా దాని సంక్షేమ బాధ్యతను విస్మరించబోమని స్పష్టంచేసింది.

కొల్హాపూర్‌లోని నందనీ గ్రామంలోని జైనమఠంలో దాదాపు 33 ఏళ్ల పాటు సేవలందించిన 'మాధురి'ని 2025 జులై 30న కోర్టు ఆదేశాల మేరకు జామ్‌నగర్‌లోని వంతారాకు తరలించారు. అయితే, భాగస్వామ్యపక్షాల వాదనలు విన్న ఉన్నత స్థాయి కమిటీ.. మాధురిని తిరిగి కొల్హాపూర్‌కు తరలించేందుకు అనుమతించింది. ఊరేగింపులకు లేదా మరే ఇతర ప్రయోజనాలకు ఏనుగును ఉపయోగించకూడదని స్పష్టంచేసింది. దానికి నిరంతర సంరక్షణ అందించాలని సూచించింది. ప్రతి 15 రోజులకోసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను తాము గౌరవిస్తామని వంతారా ఓ ప్రకటనలో స్పష్టంచేసింది.

వంతారా సంరక్షణ కేంద్రంలో నిరంతర వైద్య సంరక్షణ వల్ల మాధురి ఆరోగ్యం మెరుగైందని, దీర్ఘకాలిక సమస్యలు మాత్రం ఇంకా కొనసాగుతున్నాయని వంతారా ఈ సందర్భంగా పేర్కొంది. ఇప్పటికీ వైద్య పర్యవేక్షణ అవసరమని అభిప్రాయపడింది. మాధురి కొల్హాపూర్‌కు తిరిగి వెళ్లినంత మాత్రాన వంతారా బాధ్యత ముగిసిపోదని తెలిపింది. దాని ఆరోగ్యం మెరుగుపడే వరకు వంతారాకు చెందిన పశువైద్యులు ప్రతి 15 రోజులకు ఒకసారి కొల్హాపూర్‌కు వెళ్లి మాధురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అధికారులకు నివేదికలు సమర్పిస్తారని స్పష్టం చేసింది. కోర్టు లేదా అధికారులు ఆదేశిస్తే కొల్హాపూర్‌లో మాధురి కోసం సదుపాయాల మెరుగుకూ తోడ్పాటు అందిస్తామని వంతారా తెలిపింది. మాధురి ఎక్కడ ఉన్నా దాని శ్రేయస్సే ప్రాధాన్యమని పునరుద్ఘాటించింది.

## వేడినీళ్ల బకెట్లో కూర్చున్న చిన్నారి మృతి



కాటేదాన్: అభం శుభం తెలియని ఓ చిన్నారి వేడినీళ్ల బకెట్లో కూర్చొని తీవ్రగాయాలపాలైంది. కొద్దిసేపటికే చికిత్స పొందుతూ మృతిచెందింది. మైలార్‌దేవుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా కొత్తకోటకు చెందిన రాములుకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఏడాది క్రితం ఈ కుటుంబం మైలార్‌దేవుపల్లి ప్రగతికాలనీకి వలస వచ్చి.. అద్దె ఇంట్లో ఉంటోంది. రాములు వ్యాను డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి పదిన్నరకు ఇంటికి వచ్చాడు. పరిశ్రమలో కార్మికురాలిగా పనిచేస్తున్న తల్లి కూడా విధుల నుంచి అప్పుడే వచ్చింది. ఇద్దరూ స్నానం చేయాలని వేడి నీళ్ల కోసం బకెట్‌లో కరెంటు హీటర్ పెట్టారు. నీళ్లు వేడెక్కి ఉన్నాయి. వంట పనుల్లో తల్లిదండ్రులు మునిగిపోయారు. అదే సమయంలో చిన్న కుమార్తె మానస(4) ఆడుకుంటూ ఆ బకెట్‌లో కూర్చుండిపోయింది. కేకలు పెట్టడంతో తండ్రి వచ్చాడు. అప్పటికే బాలికకు తీవ్రగాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతిచెందింది.

## నా భర్త జీవితం సర్వనాశనమైంది : సుమంత్ భార్య




మాజీ మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్‌డీ నార్ల సుమంత్ భార్య మీడియా ద్వారా ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తమ కుటుంబం ఎదుర్కొంటున్న మానసిక క్షోభను వెల్లడించారు. మీడియాలో వస్తున్న వార్తల్లో వాస్తవాలను మాత్రమే ప్రసారం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

తప్పుడు కేసుల కారణంగా తమ కుటుంబం పూర్తిగా అస్తవ్యస్తమైందని, తన భర్త సుమంత్ జీవితం సర్వనాశనమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సుమంత్ ఐఐఎంలో చదువుకున్నాడని, మంచి కార్పొరేట్ ఉద్యోగాన్ని వదులుకుని కొండా సురేఖ వద్ద ఓఎస్‌డీగా చేరాడని తెలిపారు.

సుమంత్‌ను ఉద్దేశపూర్వకంగా టార్చర్ చేయడం, విపరీతమైన ఒత్తిడికి గురిచేయడం వల్ల తట్టుకోలేకపోయిన తన మామయ్య (సుమంత్ తండ్రి నార సుబ్రహ్మణ్యం) ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. గురువారం రాత్రి ఆయన 40 నిద్రమాత్రలు మింగగా.. కుటుంబసభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారని, ప్రస్తుతం ఆయన చావుబతుకుల మధ్య చికిత్స పొందుతున్నారని తెలిపారు. రాజకీయ కక్షల కారణంగా తమ కుటుంబాన్ని బలి చేయవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లోని మేడిపల్లి ప్రాంతానికి చెందిన హరికృష్ణపై దాడి చేశారనే ఆరోపణలతో సుమంత్‌తో పాటు మరికొంత మందిపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసులో ఏ-1గా ఉన్న సుమంత్ హైకోర్టును ఆశ్రయించగా ముందస్తు బెయిల్ లభించింది.

## కొండా సురేఖ బర్తరఫ్‌పై కేటీఆర్ రియాక్షన్ ఇదే

మొదటిపేజీ తరువాయి

22ఏ నిషేధిత భూముల స్కాం పేరుతో నిర్వహించిన ప్రజెంటేషన్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. 'కాంగ్రెస్ నాయకులు సామాన్యుల ఆస్తులను టార్గెట్ చేసి భూ దందాలకు పాల్పడుతున్నారు. మంత్రి పదవి నుంచి కొండా సురేఖ తొలగించడానికి 22-ఏ భూముల వివాదమే. ఈ భారీ భూ కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాన సూత్రధారి అని, రెవెన్యూ శాఖ మంత్రి పాత్రధారిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ మంత్రి కేవలం సారీ చెబితే సరిపోదు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి కూడా తన పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

రాష్ట్రంలో సంక్షేమం పక్కనపెట్టి కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, భూ ఆక్రమణలే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున బాధితులకు అండగా నిలబడి ప్రభుత్వాన్ని ఎండగడతామని' స్పష్టం చేశారు.

# మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి

చోరీకి గురైన ఆయుధాలు, మ్యాగజైన్స్, బుల్లెట్స్, బైనాక్యులర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఆర్మీ విశ్రాంత అధికారితో పాటు మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు సమాచారం. ఆయుధాల చోరీ కేసులో బొల్లారం, మల్కాజిగిరి పోలీసులు, ఎన్ఐఏ, ఆర్మీ ఇంటెలిజెన్స్ అధికారులు గత కొన్ని రోజులుగా దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. చోరీకి గురైన ఆయుధాలను మహబూబ్‌నగర్‌లో ఉంటున్న ఆర్మీ విశ్రాంత అధికారి నివాసంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు నిన్న రాత్రి స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది.

మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాలు భద్రపరిచే ప్రాంతం (కోటె)లో బెల్ ఆఫ్ ఆర్మ్స్ ఇన్‌ఛార్జి, బుల్లెట్స్ ఇచ్చే అమ్మినిషన్ సెక్షన్ ఇన్‌ఛార్జి ఉంటారు. వీరిద్దరి సహకారంతోనే విశ్రాంత ఆర్మీ అధికారి.. వీలు చిక్కినప్పుడల్లా చోరీకి పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నారు. దీనికి సంబంధించి పోలీసులు మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి వివరాలను బయటపెట్ట లేదు. మల్కాజిగిరి సీపీ.. ఆర్మీ అధికారులతో కలిసి ఇవాళ సాయంత్రం లేదా రేపు.. మీడియాకు వివరాలు వెల్లడించే అవకాశముందని సమాచారం.

### ఆర్మీ ఆయుధాలను గుంత తీసి పాతిపెట్టిన హవల్దార్.. వివరాలు వెల్లడించిన డీజీపీ

మొదటిపేజీ తరువాయి

"ఆగస్టు 31న మద్రాస్ రెజిమెంట్‌లోని బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లో ఆయుధాల చోరీ జరిగింది. పిస్టల్స్, మ్యాగజైన్లు, బుల్లెట్స్, బైనాక్యులర్ చోరీ చేశారు. బ్రిగేడియర్ ఫిర్యాదు మేరకు బొల్లారం పీఎస్‌లో కేసు నమోదు చేశాం. 12 ఆయుధాలు, బుల్లెట్లు, బైనాక్యులర్‌ను చోరీ చేశారు. బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లోకి ఎవరెవరికి అనుమతి ఉందని విచారించాం. ఆర్మ్స్ కోట్ ఇన్‌ఛార్జ్ వినోద్‌కుమార్‌తో పాటు అమ్యునేషన్స్ కోర్టు (ఆయుధాగారం) ఇన్‌ఛార్జ్ బల్లి మధులను అనుమానితులుగా విచారించాం. ఎలాంటి ఆధారాలు దొరకలేదు. అనంతరం హవల్దార్లుగా పనిచేసిన ప్రకాశం జిల్లాకు చెందిన టీపీఎస్ రావు, నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన మల్లేశ్ అలియాస్ రాజును విచారించాం.

మా దగ్గర ఉన్న ఆధారాలతో మల్లేశ్ కదలికల గురించి ప్రశ్నించాం. కదలికల గురించి వాస్తవాలు చెప్పకుండా అతడు దాచిపెట్టాడు. తొలుత విచారణ కోసం మేం పిలిస్తే రాలేదు. ఫోన్ కాల్ లిస్ట్, వాట్సప్ చాటింగ్‌లు డిలీట్ అయ్యాయి. ఆ తర్వాత మల్లేశ్‌ను ప్రశ్నిస్తున్నప్పుడు ఆయన ముఖంలో చెమటలు పట్టి భయం కనిపించింది. కేసు తీవ్రతను ఆయన భార్యకు వివరించాం. ఆమె గట్టిగా ప్రశ్నించడంతో మల్లేశ్ నిజం అంగీకరించాడు. చోరీ చేసిన ఆయుధాలను నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని స్వగ్రామానికి తీసుకెళ్లి గుంతతీసి పాతిపెట్టాడు. వాటిని స్వాధీనం చేసుకున్నాం" అని డీజీపీ వివరించారు.

## "22ఏ పొరపాటు కాదు.. దురుద్దేశంతో చేసిన దుర్మార్గం"

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు మాట్లాడారు.

"ఫోన్ చేస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని స్వయంగా కలిసినా ఫలితం లేదు. 22ఏ పొరపాటు కాదు.. దురుద్దేశంతో చేసిన దుర్మార్గం. కేసీఆర్ నాయకత్వంలో పోరాడి ప్రభుత్వం మెడలు వంచుతాం. తప్పు కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్‌పై నెపం నెడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి భూమే కేంద్రంగా పాలన చేస్తున్నారు. 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ భూములపై కన్నేశారు.

హైడ్రాకు బడాబాబులు కనిపించరు.. పేదలపైనే వారి ప్రతాపం. పొంగులేటికి నైతిక బాధ్యత ఉంటే వెంటనే పదవికి రాజీనామా చేయాలి. 22ఏ నుంచి సీఎం ఇల్లు తొలగించినప్పుడు సామాన్యులవి ఎందుకు తీయడం లేదు అధికారులు తప్పు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదు వెంటనే 22ఏ జాబితా నుంచి ప్రజల ఆస్తుల్ని తొలగించాలి. 30 శాతం కమీషన్ వ్యవహారంపై జ్యుడీషియల్ విచారణ చేయాలి. సీఎం రేవంత్‌రెడ్డికి తెలిసే అంతా జరిగింది. దీనిలో మొదటి ముద్దాయి రేవంత్, రెండో ముద్దాయి పొంగులేటి. నిషేధిత జాబితా నుంచి ప్రజల ఆస్తులు తొలగించే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని హరీశ్‌రావు అన్నారు.

## త్వరలోనే పాలిటెక్నిక్ విద్యార్థులకు గుడ్‌న్యూస్: మంత్రి వివేక్

మొదటిపేజీ తరువాయి

త్వరలోనే పాలిటెక్నిక్ విద్యార్థులకు గుడ్‌న్యూస్ చెబుతామని తెలంగాణ మంత్రి వివేక్ తెలిపారు. జీవో నంబర్ 97లో మార్పులు తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. శాసనసభలో విద్యాసంస్కరణలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు.

"పాలిటెక్నిక్ విద్యను రూ.8వేల కోట్లతో ఆధునికీకరించాలని భావిస్తున్నాం. పాలిటెక్నిక్ విద్య ప్రైవేటీకరణ అవుతుందని అపోహలు ఉన్నాయి. ఇది ప్రభుత్వ అధీనంలోనే ఉంటుంది. ఏఐసీటీఈ సర్టిఫికెట్ కొనసాగుతుందని విద్యార్థులకు చెప్పాం. ఇంజినీరింగ్‌లో లేటరల్ ఎంట్రీ ఉంటుందని వివరించాం. కొత్త కోర్సులపై అధ్యాపకులకు శిక్షణ ఇస్తాం" అని వివేక్ వివరించారు.

## "రాష్ట్రంలో 30% కమిషన్ ప్రభుత్వం"

మొదటిపేజీ తరువాయి



బీఆర్ఎస్ హయాంలో భూముల విలువ భారీగా పెరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 22ఏ అంశంతో కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో భూదోపిడి విచ్చలవిడిగా జరుగుతుందని మంత్రులు దండుపాళ్యం ముఠాలా తయారయ్యారన్నారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న భూములపై సీఎం రేవంత్ కన్నేశారని మూసీ పేరుతో వేల ఎకరాలు దోచుకున్నారని ఫ్యూచర్ సిటీలో సీఎం రేవంత్ ఆయన సోదరుడికి ఐదు ఎకరాల భూమిని కట్టబెట్టారన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి స్కీమ్ వెనుక ఒక స్కామ్ ఉంటుందని కాంగ్రెస్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు.

22ఏ వల్ల లక్షలాది మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. 22ఏ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా ఓ బాధితుడు 22ఏతో మా స్థలాలకు లోన్లు రాక ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్‌ను కలిసినా సమస్య పరిష్కారం కాలేదన్నామని తమ ఆవేదనని వెల్లిబుచ్చుకున్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శనివారం సెప్టెంబర్ 12,2026
www.trinetnews.com

# దేశంలోనే తొలి సారిగా డిగ్రీ, ఇంజనీరింగ్ లో బీఎఫ్ఎస్ఐ కోర్సులకు శ్రీకారం

**-చాలా ఏళ్లు తర్వాత అకడమిక్ కరిక్యులంలో మార్పులు**
**-మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11:**
ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుతో పాటు విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని
మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రెండున్నరేళ్ల వ్యవధిలో విద్యా వ్యవస్థ లో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. ప్రభుత్వ పరంగా ప్రీ ప్రైమరీ సెక్షన్లను కూడా ప్రారంభించాం అని మంత్రి తెలిపారు. ప్రస్తుత మార్కెట్... పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మన రాష్ట్ర యువతను "రెడీ టూ వర్క్ ఫోర్స్"గా తీర్చి దిద్దేందుకు యాంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించామని మంత్రి వివరించారు. చాలా ఏళ్ల తర్వాత అకడమిక్ కరిక్యులంలో మార్పులు చేర్పులు చేశాం. చదువుకుంటూనే విద్యార్థులు సంపాదించేలా ప్రముఖ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పించే ఏర్పాట్లు చేశామన్నారు. బీఎఫ్ఎస్ఐ( బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్) కన్సార్టియం సహకారంతో దేశంలోనే తొలి సారిగా డిగ్రీ, ఇంజనీరింగ్ లో బీఎఫ్ఎస్ఐ కోర్సులకు శ్రీకారం చుట్టాం. మనల్ని చూసి ఈ తరహా కోర్సులను కర్ణాటక, తమిళనాడు లాంటి అనేక రాష్ట్రాల్లో ప్రారంభించారని మంత్రి తెలిపారు. 2004లో అప్పటి మా కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మంత్రి గుర్తు చేశారు.
గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ కార్యక్రమాన్ని నీరు గార్చేందుకు ప్రయత్నించిందని,
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి పౌష్టికాహారంతో కూడిన బ్రేక్ ఫాస్ట్ సహా అనేక సంక్షేమ



కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కొత్తగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని వివరించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బందికి కూడా విస్తరించాం.
ప్రైవేట్ బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేలా మా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తోంది. ప్రీ ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు 104 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని మంత్రి వెల్లడించారు.
టీ హబ్ తరహాలోనే వరంగల్ లో ఇంక్యుబేషన్ హబ్ ను(కె - హబ్) ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లోనూ ఈ తరహా ఇంక్యుబేషన్ హబ్ లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి వివరించారు. మా హయాంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఎన్ రోల్మెంట్(అడ్మిషన్స్) 27 శాతానికి పెరిగిందన్నారు. రూ.21వేల కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ కాన్సెప్ట్ వెనుక ఒక గొప్ప సామాజిక దృక్పథం ఉందని మంత్రి తెలిపారు. ఎలాంటి వివాదాలు లేకుండా టీచర్ల బదిలీలు, ప్రమోషన్స్ చేపట్టాం.
వివిధ దేశాల్లో విజయవంతంగా అమలు అవుతున్న విద్యా సంస్కరణలను స్వయంగా పరిశీలించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధ్యాపకులను అక్కడికి పంపించామని మంత్రి వివరించారు. కోఠి ఉమెన్స్ కళాశాలను వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీగా మార్చి రూ.500 కోట్లు కేటాయించామన్నారు. టీసీఎస్ సహకారంతో రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా అభివృద్ధి చేశామని మంత్రి చెప్పారు. క్రీడలకు పెద్ద పీట వేసేలా యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించింది. దీనిని ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో హై పర్ఫామెన్స్ ఇన్స్టిట్యూట్ గా అభివృద్ధి చేసేలా పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్తోందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

# కొత్త ఫ్లైఓవర్లపై స్పెషల్ ఫోకస్

**నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తాం: చీఫ్ ఇంజినీర్ జ్యోతిర్మయి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11:**
నగరంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు జీహెచ్ఎంసీ వేగంగా అడుగులు
వేస్తోంది. ఇటీవలే సైదాబాద్ స్టీల్ ఫ్లైఓవర్, మూసారాంబాగ్ బ్రిడ్జిలను సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఇంజనీరింగ్ విభాగం, ఇప్పుడు మరో రెండు కీలక ప్రాజెక్టులపై దృష్టి సారించింది. సికింద్రాబాద్ పంజాగుట్ట మధ్య ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు రూ.152 కోట్ల అంచనా వ్యయంతో రసూల్ పురా ఫ్లైఓవర్ నిర్మించడంపై దృష్టిసారించారు. ఇప్పటికే స్థల సేకరణ, భూపరీక్షలు పూర్తి చేసిన అధికారులు, నివేదికలు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు, మైలార్ దేవ్ పల్లి ఫ్లైఓవర్ ప్రా జెక్టుపై కూడా ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. పాతబస్తీ నుంచి శంషాబాద్ ఎయిర్పోర్టు కు సాఫీ ప్రయాణం కోసం మైలార్దేవ్పల్లి నుంచి శంషాబాద్ రోడ్, కాటేదాన్ వరకు మూడు రద్దీ జంక్షన్లను కలుపుతూ ఆరు లేన్ల గ్రేడ్ సెపరేటర్ ఫ్లైఓవర్కు ప్రతిపాదనలు పంపారు. దీనికి సంబంధించి సవరించిన అంచనా వ్యయం ఆమోదం కోసం ప్రభుత్వం పరిశీలనలో ఉంది.
జీహెచ్ఎంసీ పరిధిలో నూతన ఆరు లేన్ల ఫ్లై ఓవర్ నిర్మాణం అంచనా వ్యయం సుమారు రూ.345 కోట్లుగా ఉంది. ఈ ప్రాజెక్టుపూర్తయితే పాతబస్తీ, కంచన్బాగ్, ఎల్బీనగర్ ప్రాంతాల నుంచి శంషాబాద్ ఎయిర్పో ర్టుకు రాకపోకలు సులభతరం అవుతాయి. మైలార్దేవ్ పల్లి, కాటేదాన్, శంషాబాద్ రోడ్ జంక్షన్లలో ట్రాఫిక్ రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ప్రభుత్వ పరిపాలనా పరమైన మంజూరీ పెండింగ్లో ఉన్నప్పటికీ, సమయం వృథా కాకుండా టెండర్ ప్రక్రియ ను ముందస్తుగా చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించినట్లు తెలుస్తోంది. మరోవైపు, టెండర్లతో పాటు స్థల సేకరణపై

**నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తాం: చీఫ్ ఇంజినీర్**
ప్రస్తుతం త్వరలో పనులు ప్రారంభం కానున్న రసూల్ పూర, మైలార్దేవ్పల్లి ఆరులేన్ల ఫ్లై ఓవర్ పనులపై ప్రత్యేకంగా ఫోకస్ చేసినట్లు జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజనీర్ జ్యోతిర్మయి వెల్లడించారు. వీటితో పాటు కేబీఆర్ చుట్టూ జరుగుతున్న పనులను కూడా నిరంతరం పర్యవేక్షిస్తూ, తనిఖీ చేస్తున్నామన్నారు. నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని జ్యోతిర్మయి వెల్లడించారు. నగరంలో సిగ్నల్ రహిత ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రతిపాదించిన హెచ్ సిటీ పనుల్లో భాగంగా ఇప్పటికే సైదాబాద్ స్టీల్ ఫ్లైఓవర్, మూసారాంబాగ్ బ్రిడ్జిలను అందుబాటులోకి తీసుకొచ్చామని గుర్తుచేశారు.

# చెరువుల హద్దులకు రక్షణ కవచం...

- **మత్స్యకారుల బతుకులకు భరోసా**
- **ఎఫ్టీఎల్ హద్దుల పరిరక్షణపై రాజీ పడబోం**
- **అన్ని చెరువులకు పరిరక్షణ కమిటీల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం**
- **ఇప్పటికే 44 వేల చెరువులకు జియో ట్యాగింగ్**
- **నెల్లికల్ ఎత్తిపోతల పథకంపై సభాముఖంగా విస్పష్టమైన హామీ**
- **జూన్ 2027 నాటికి 7,800 ఎకరాలకు సాగునీరు**
- **డిసెంబర్ 2027 నాటికి మొత్తం 24 వేల ఎకరాల ఆయకట్టుకు జలసిరులు**
- **పీడీఎస్‌లో అదనపు నిత్యావసర సరుకుల పంపిణీపై సానుకూల పరిశీలన**
- **శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11:**
చెరువు నిండితే పల్లె పచ్చబడుతుందని, మత్స్యకారుడి వల నిండితే అతని కుటుంబంలో వెలుగులు విరుస్తాయని, అందుకే చెరువులు, కుంటలు, ఇతర జలవనరుల పరిరక్షణతోపాటు వాటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల జీవనోపాధిని కాపాడటాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య అంశంగా భావిస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. చెరువుల పూర్తి నీటిమట్టం---ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్టీఎల్) హద్దులను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుతామని, జలవనరుల ఆక్రమణలను ఉపేక్షించబోమని ఆయన శాసన మండలి వేదికగా ప్రకటించారు. శుక్రవారం శాసన మండలిలో జరిగిన చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన అంశాలకు మంత్రి సమాధానమిచ్చారు. చెరువుల ఎఫ్టీఎల్ హద్దులు దెబ్బతిన్నా, జలవనరులు ఆక్రమణలకు గురైనా, వాటిపై ఆధారపడి జీవించే మత్స్యకార కుటుంబాలకు నష్టం వాటిల్లినా ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని చెప్పారు. సభ దృష్టికి తీసుకొచ్చిన నిర్దిష్ట సమస్యను నీటిపారుదల శాఖ అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. వారం రోజుల్లోగా సంబంధిత చెరువును సందర్శించి, జలవనరుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలు, స్థానిక మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి అవసరమైన కార్యాచరణపై నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.
"చెరువులు, వాటి ఎఫ్టీఎల్ హద్దుల పరిరక్షణకు నేను సంపూర్ణంగా కట్టుబడి ఉన్నాను. ఎక్కడైనా ఎఫ్టీఎల్ హద్దులు దెబ్బతిన్నా, ఆక్రమణలు జరిగినా, మత్స్యకారులకు అన్యాయం వాటిల్లినా నిర్దిష్ట వివరాలను నా దృష్టికి తీసుకురండి. ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటుంది" అని మంత్రి సభకు భరోసా ఇచ్చారు. రాష్ట్రం ఏర్పడిన సమయంలో సుమారు 2,150గా ఉన్న మత్స్య సహకార సంఘాల సంఖ్య ప్రస్తుతం ఆరు వేలకు పైగా పెరిగిందని సభ్యులు సభ దృష్టికి



తీసుకొచ్చారు. అదేవిధంగా సంఘాల సభ్యత్వం సుమారు రెండు లక్షల నుంచి 6.5 లక్షలకు చేరిందని వివరించారు. చెరువులు, ఇతర జలవనరుల పరిరక్షణలో మత్స్య సహకార సంఘాలకు మరింత క్రియాశీలమైన పాత్ర కల్పిస్తూ సమగ్ర విధానాన్ని రూపొందించాలని సభ్యులు కోరారు. జలవనరుల ఆరోగ్యంతోనే మత్స్యకారుల జీవనోపాధి ముడిపడి ఉన్నందున, చెరువుల పర్యవేక్షణ, చేప పిల్లల సంరక్షణ, ఆక్రమణలు లేదా ఇతర ముప్పులను తక్షణమే ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో మత్స్యకార సంఘాలు స్థానిక సంరక్షకులుగా సమర్థవంతమైన పాత్ర పోషించగలవని సూచించారు.

**అన్ని చెరువులకు పరిరక్షణ కమిటీలు**
రాష్ట్రంలోని అన్ని చెరువులకు పరిరక్షణ, నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇటువంటి కమిటీలు పనిచేశాయని, అనంతర కాలంలో ఆ వ్యవస్థ నిలిచిపోయిందని తెలిపారు. జలవనరుల సమర్థ నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ, ఆక్రమణల నిరోధానికి కమిటీల వ్యవస్థను పునరుద్ధరించాలని వచ్చిన సిఫారసుల మేరకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 44 వేల చెరువులకు జియో ట్యాగింగ్ పూర్తయిందని మంత్రి తెలిపారు. ఈ సమగ్ర సమాచార వ్యవస్థ చెరువుల స్థితిగతులను పర్యవేక్షించడంతోపాటు వాటి పరిరక్షణకు అవసరమైన కార్యాచరణ రూపొందించేందుకు బలమైన ప్రాతిపదికగా ఉపయోగపడుతుందని చెప్పారు.
చెరువుల పరిరక్షణకు అదనపు నిధులు అవసరమైతే వాటిని సమకూర్చేందుకు ప్రభుత్వం వెనుకాడబోదని స్పష్టం చేశారు. చెరువుల సంరక్షణ, ఎఫ్టీఎల్ హద్దుల పరిరక్షణ, మత్స్యకారుల జీవనోపాధికి భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్య అంశాలని పునరుద్ఘాటించారు. నెల్లికల్‌పై సభాముఖంగా విస్పష్టమైన హామీ
నల్లగొండ జిల్లాలోని నెల్లికల్ ఎత్తిపోతల పథకాన్ని డిసెంబర్ 2027 నాటికి సంపూర్ణంగా పూర్తి చేసి, సుమారు 24 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసన మండలి సాక్షిగా విస్పష్టమైన హామీ ఇచ్చారు. నెల్లికల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా గుర్తించిందని చెప్పారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశించుకున్న గడువులోగా రెండు దశలను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని వివరించారు.
తొలి దశలో జూన్ 2027 నాటికి 7,800 ఎకరాలకు సాగునీరు అందిస్తామని, మిగిలిన సుమారు 16 వేల ఎకరాలకు డిసెంబర్ 2027 నాటికి నీరందించి మొత్తం 24 వేల ఎకరాల ఆయకట్టును సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారు. "సభాముఖంగా విస్పష్టమైన హామీ ఇస్తున్నాను. మొదటి దశను జూన్ 2027 కంటే ముందుగానే పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. డిసెంబర్ 2027 నాటికి మొత్తం ప్రాజెక్టును పూర్తి చేసి, 24 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు.
గత ప్రభుత్వ హయాంలో ఈ పథకం పనులకు కేవలం రూ.25.42 కోట్లు మాత్రమే విడుదలయ్యాయని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు రూ.310.681 కోట్లు విడుదల చేసి, దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టు పనులకు వేగం పెంచిందన్నారు. తాను స్వయంగా రెండుసార్లు ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించానని, నీటిపారుదల శాఖ కార్యదర్శి కూడా రెండుసార్లు సందర్శించి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారని తెలిపారు. నెల్లికల్ ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల దశాబ్దాల నిరీక్షణకు తెరదించాలన్నది ప్రభుత్వ దృఢ సంకల్పమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు.

**ఆహార భద్రత నుంచి పోషక భద్రత దిశగా...**
ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రస్తుతం అందిస్తున్న బియ్యం, గోధుమలు, చక్కెరతోపాటు మరికొన్ని నిత్యావసర సరుకులను పంపిణీ చేసే ప్రతిపాదనను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో ప్రొఫెసర్ ఎం.కోదండరామ్‌తోపాటు పలువురు సభ్యులు చేసిన సూచనలపై మంత్రి స్పందించారు. పీడీఎస్ పరిధిలోకి అదనపు సరుకులను తీసుకురావడం ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, అందుకు అవసరమయ్యే ఆర్థిక భారాన్ని సమగ్రంగా అంచనా వేస్తున్నామని తెలిపారు. "అదనపు నిత్యావసర సరుకుల పంపిణీ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఆర్థిక ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నాం. ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని మంత్రి స్పష్టం చేశారు. సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం ఆహార భద్రతను కల్పిస్తోందని, అయితే పేద కుటుంబాలకు పోషక భద్రతను అందించాలంటే పప్పులు, వంట నూనెలు వంటి సరుకులను కూడా చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేయాలని సభ్యులు సూచించారు. దీనివల్ల పేదల ఆహారంలో పోషక విలువలు పెరగడంతోపాటు రాష్ట్రంలో పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. చౌకధరల దుకాణాల ఆర్థిక స్థిరత్వం మెరుగుపడి, భవిష్యత్తులో అవి "పేదల సూపర్ బజార్లు"గా రూపాంతరం చెందే అవకాశం ఉంటుందని సభ్యులు అభిప్రాయపడ్డారు.

# భూమి పూజ కార్యక్రమానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి, ఉప్పల్ జెడ్ సి రాధిక గుప్తా**
**30 కోట్ల వ్యయంతో ఆత్మగౌరవ భవనం**
**భారీ ఏర్పాట్లు చేస్తున్న ఆర్యవైశ్య మహాసభ**
**రాష్ట్ర ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలి**
**మేడ్చల్ జిల్లాకే గర్వకారణం : బెలిదే రమేష్**






**హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11**
ఉప్పల్ భగాయత్ లో ఈనెల 13న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉప్పల్ బగాయత్ లో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించింది. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దాదాపు 30 కోట్ల రూపాయల వ్యయంతో ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. గతవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యదర్శులు బెలిదే రమేష్ గుప్తా, బచ్చు నగేష్ గుప్తాల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ హాజరై ఈనెల 13న ఉప్పల్ భగయత్ లో నిర్వహించే భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఆర్యవైశ్యులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తమ జిల్లాలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆత్మగౌరవ భవన నిర్మాణం జరగడం ఎంతో గర్వంగా ఉందని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా నుంచి సుమారు ఐదువేల మంది ఆర్యవైశ్యుల తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈనెల 13న ఉదయం ఎనిమిది గంటలకు భూమి పూజ స్థలంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నామని ఆసక్తి ఉన్న దంపతులు పాల్గొనవచ్చని వారు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంగా ఉప్పల్ బగాయత్ లో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం ఉదయం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎం ఎం సి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాలు పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్యవైశ్య మహాసభ నిర్వాహకులకు వారు సూచించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆర్యవైశ్యుల ఐక్యతను చాటుకోవాలని నిర్వాహకులు కోరారు.

# రెడ్డి జాతిపైన అసభ్యకరంగా అనుచితమైన వ్యాఖ్యలు చేసిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై మోత్కూర్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసిన రెడ్డి సంఘం

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు11:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం శుక్రవారం రోజు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రెడ్డి జాతి పైన అసభ్యకరంగా అనుచితమైన వ్యాఖ్యలు చేసిన కారణంగా చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మోత్కూర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు లింగాల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కులాల మధ్య జాతుల మధ్య వైశమ్యాలు సృష్టించి రాజకీయంగా ఎదగాలనుకోవడం మూర్ఖత్వం అని తీన్మార్ మల్లన్నకు రాజకీయంగా గానీ, వ్యక్తిగతంగా కానీ ఏదైనా ఉంటే దాన్ని ఆ వ్యక్తులతో చూసుకోవాలి కాని మొత్తం రెడ్డి జాతినే అవమానించేలా మాట్లాడితే మాత్రం ఊరుకునేది లేదని తీన్మార్ మల్లన్నకు తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పైళ్ల సోమిరెడ్డి, ముప్ప వెంకటరెడ్డి, బద్దం రామ నర్సింహారెడ్డి, ఫుల్సాని వెంకటరెడ్డి , అమనగంటి వెంకటరెడ్డి, గంటా వేమల్ రెడ్డి,




కృష్ణారెడ్డి,సోలిపురం చంద్రారెడ్డి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, సామ నర్సిరెడ్డి, బిల్లా సోమిరెడ్డి,బద్దం మల్లారెడ్డి, ముప్ప మల్లారెడ్డి, ముప్ప తిరుమలరెడ్డి, కొంతం మహేందర్ రెడ్డి, కొప్పుల రవీందర్ రెడ్డి,సామల ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలి

**కులగణన చేద్దామా వద్దా బీజేపీ సభ్యులు సూటిగా చెప్పాలి**
**కులగణనతోనే బలహీన వర్గాలకు న్యాయం.. దేశ సంపద సమాన పంపిణీకి మార్గం**
**తెలంగాణలో చేసిన సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే తరహాలో దేశవ్యాప్తంగా సర్వే చేయాలి**
**వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11: దేశంలో సామాజిక అసమానతలను తొలగించి బలహీన వర్గాలకు న్యాయం చేయాలంటే జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కులగణన చేద్దామా వద్దా అనే విషయాన్ని బీజేపీ సభ్యులు సూటిగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే ను దేశానికి ఆదర్శంగా తీసుకుని, దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి సమగ్ర సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం
రాష్ట్ర అసెంబ్లీలో జనగణన, కులగణన అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. కులగణన అనేది కులాలకు, రాజకీయ పార్టీలకు సంబంధించిన అంశం కాదని, సమాజ శ్రేయస్సుకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలను సరిచేయాలంటే ముందుగా వాటి తీవ్రతను, స్వభావాన్ని తెలుసుకోవాల్సి ఉంటుందని, అందుకు కులగణన ఎంతో కీలకమని అన్నారు.

**తెలంగాణ సర్వే దేశానికే ఆదర్శం**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించిందని భట్టి తెలిపారు. రాష్ట్రంలో ఏ కులానికి ఎంత జనాభా ఉంది, వారి వృత్తులు ఏమిటి, ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది, ఎంతమంది చదువుకున్నారు, ఎంతమంది ఉద్యోగాల్లో ఉన్నారు, ఎంతమంది నిరుద్యోగులు, భూమి ఉన్నవారు ఎంతమంది, లేనివారు ఎంతమంది వంటి అనేక అంశాలను కూలంకషంగా సేకరించామని చెప్పారు.
ప్లానింగ్ శాఖను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ సీఎంగా తాను ప్రతిరోజూ ఈ ప్రక్రియను సమీక్షిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వేను నిర్వహించామని తెలిపారు. తెలంగాణలో నిర్వహించిన ఈ సర్వే దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. సర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు ప్రతిపక్ష సభ్యులు సైతం అభినందించారని గుర్తుచేశారు.

**దేశమంతా తెలంగాణ మోడల్ కావాలి**

తెలంగాణలో జరిగిన సర్వే తరహాలో దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి డిమాండ్ చేస్తోందని భట్టి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి పార్లమెంట్‌లోని వివిధ పార్టీల నాయకులతో పాటు ప్రధానమంత్రిని కూడా కలిసి దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని విజ్ఞప్తి చేశారని చెప్పారు. మంత్రులు కూడా ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారని వివరించారు. అయినప్పటికీ కేంద్రం నుంచి ఆశించిన విధంగా స్పందన రాకపోవడంతో ఢిల్లీలో అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించి సమావేశం నిర్వహించి, తెలంగాణలో అమలు చేసిన విధానాన్ని వివరించామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇదే తరహాలో కులగణన నిర్వహించాలని కోరామని చెప్పారు.

**జనగణనలో కులగణన చేర్చాల్సిందే**

జనగణన నిర్వహించే సమయంలోనే కులగణనను కూడా అందులో చేర్చుతామని అప్పట్లో కేంద్రం చెప్పిందని భట్టి గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న జనగణనలో కులగణనను చేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జనగణనలో కులగణనను చేర్చాలని డిమాండ్ చేశారు. కులగణన లేకుండా దేశంలోని బలహీన వర్గాల వాస్తవ పరిస్థితులను ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు. కులగణనను చేర్చకుండా ప్రజలను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు.

**బీజేపీ సభ్యులు సూటిగా చెప్పాలి**

"కులగణన చేద్దామా వద్దా అనే విషయాన్ని బీజేపీ సభ్యులు సూటిగా చెప్పాలి. కులగణనకు అనుకూలమైతే సభ తరపున కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రికి పిలుపునివ్వాలి. వ్యతిరేకమైతే అదే విషయాన్ని స్పష్టంగా చెప్పాలి" అని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో సర్వే జరిగిన విషయాన్ని అసెంబ్లీలోనే అభినందించి, ఇప్పుడు దేశంలో ఎక్కడా కులగణన జరగలేదని చెప్పడం సరైన విధానం కాదన్నారు. తెలంగాణ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరుతున్నామని స్పష్టం చేశారు.

**కులగణన ఒక 'ఎక్స్‌రే'**

సమాజంలో ఆస్తులు, వనరులు అందరికీ సమానంగా అందడం లేదని భట్టి పేర్కొన్నారు. ఈ అసమానతలను తొలగించాలంటే ముందుగా సమస్య ఎక్కడ ఉందో తెలుసుకోవాల్సి ఉంటుందని అన్నారు. "సమాజం ఆరోగ్యంగా లేకపోతే ముందుగా ఎక్స్‌రే తీయాలి. వ్యాధిని నిర్ధారించాలి. ఆ తర్వాతే చికిత్స చేయాలి. సమాజంలో ఉన్న అసమానతలను గుర్తించే ఎక్స్‌రేనే కులగణన" అని భట్టి అభివర్ణించారు. కులగణన ద్వారా వివిధ సామాజిక వర్గాల వాస్తవ జనాభా, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయని, ఆ సమాచారం ఆధారంగా సంక్షేమ, అభివృద్ధి విధానాలను రూపొందించవచ్చని అన్నారు. జనాభా ప్రాతిపదికన అవకాశాలు, వనరులు, అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా చేరేలా చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా తెలంగాణలో నిర్వహించిన తరహాలో సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే నిర్వహిస్తామని ప్రకటించారు. ఆ సర్వే ద్వారా దేశంలోని వివిధ సామాజిక వర్గాల వాస్తవ పరిస్థితులను తెలుసుకుని, వాటి ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తామని చెప్పారు. జనాభా ప్రాతిపదికన దేశ అభివృద్ధికి అవసరమైన నిధులు, వనరులు, అవకాశాలు, ఆస్తులు అందరికీ న్యాయంగా, సమానంగా చేరేలా విధానాలను అమలు చేస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## పాడి రంగం బలోపేతానికి ప్రజా ప్రభుత్వం చర్యలు -- మంత్రి వాకిటి శ్రీహరి

పాడి రైతులకు గిట్టుబాటు ధర.. గోపాలమిత్రలకు సంక్షేమ సౌకర్యాలు
మధిర, కొడంగల్‌లో సెర్ఫ్ భాగస్వామ్యంతో పాడి గేదెల పంపిణీ
పశుసంవర్ధక శాఖలో 1100 మందికిపైగా ఉద్యోగులకు ప్రమోషన్లు.. పారదర్శకంగా బదిలీలు



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11: రాష్ట్రంలో పాడి పరిశ్రమను మరింత బలోపేతం చేసి, పాడి రైతులకు మెరుగైన ఆదాయం కల్పించడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.
శుక్రవారం శాసనసభలో సభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, గండ్ర సత్యనారాయణ రావు, వీర్లపల్లి శంకరయ్యలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.
పెరుగుతున్న పాల ఉత్పత్తి–మంత్రి వాకిటి శ్రీహరి
రాష్ట్రంలో పాల ఉత్పత్తి క్రమంగా పెరుగుతోందని మంత్రి తెలిపారు. 2024--25లో 59.35 లక్షల టన్నులు, 2025--26లో 61.75 లక్షల టన్నుల పాల ఉత్పత్తి నమోదైందన్నారు. 2026--27లో ఆరు నెలల కాలానికి సుమారు 30 లక్షల టన్నుల పాల ఉత్పత్తి జరుగుతుందని ముందస్తు అంచనా ఉన్నట్లు వెల్లడించారు.
పాడి రైతులకు గిట్టుబాటు ధర–
పాడి రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వాకిటి తెలిపారు. ఆగస్టు 16 వ తేదీ నుంచి గేదె పాలకు ప్రతి కిలో వెన్నకు రూ.914, ఆవు పాలకు ప్రతి కిలో వెన్నతో పాటు మొత్తం ఘనపదార్థాల ప్రాతిపదికన రూ.340 ధరలను నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు నాణ్యమైన పాల సేకరణకు అనుగుణంగా గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పాడి రంగాన్ని గ్రామీణ కుటుంబాలకు స్థిరమైన ఆదాయ వనరుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.
మధిర, కొడంగల్‌లో పాడి గేదెల పంపిణీ–
పాడి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా మధిర, కొడంగల్ నియోజకవర్గాల్లో సెర్ఫ్ భాగస్వామ్యంతో పాడి గేదెల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని మంత్రి వాకిటి తెలిపారు. పాడి పశువుల సంఖ్యను పెంచడంతో పాటు, రైతులకు నిరంతర ఆదాయం వచ్చేలా పాడి ఆధారిత జీవనోపాధిని ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.
గోపాలమిత్రల సంక్షేమానికి ప్రాధాన్యం
పాడి రంగంలో క్షేత్రస్థాయిలో కీలక సేవలు అందిస్తున్న గోపాలమిత్రల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గోపాలమిత్రలకు మెడిక్లెయిమ్, వ్యక్తిగత ప్రమాద బీమా, సకాలంలో గౌరవ వేతనం, శిక్షణ, సాంకేతిక సహాయం, పర్యవేక్షణ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. పశువుల ఆరోగ్యం, పాడి రైతుల ప్రయోజనాలు, గ్రామీణ పాడి వ్యవస్థ బలోపేతంలో గోపాలమిత్రల పాత్ర కీలకమని మంత్రి అన్నారు.
పశుసంవర్ధక శాఖలో ప్రమోషన్లు.. పారదర్శక బదిలీలు
పశుసంవర్ధక శాఖలో సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. 1100 మందికిపైగా ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చి, బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించామని వెల్లడించారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.
ఆక్సిటోసిన్ వినియోగంపై ప్రత్యేక ప్రతిపాదన లేదు
పాడి పరిశ్రమలో ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ల వినియోగాన్ని నిరోధించేందుకు ప్రస్తుతం ప్రభుత్వం వద్ద ప్రత్యేకమైన ప్రతిపాదన ఏదీ లేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే పశువుల ఆరోగ్యం, పాల నాణ్యత, వినియోగదారుల భద్రత, పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.
నందిని కంటే విజయ డెయిరీ ఎక్కువ ధర చెల్లిస్తోంది
కర్ణాటకలోని నందిని డెయిరీతో పోలిస్తే తెలంగాణలో విజయ డెయిరీ ద్వారా పాడి రైతులకు ఎక్కువ ధరలు చెల్లిస్తున్నామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. పాడి రైతుల ఆదాయాన్ని పెంచడం, పాల సేకరణ వ్యవస్థను బలోపేతం చేయడం, విజయ డెయిరీని మరింత బలోపేతం చేయడం ద్వారా తెలంగాణ పాడి రంగానికి కొత్త దిశను చూపిస్తామని మంత్రి పేర్కొన్నారు. "పాడి రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.. పాడి పరిశ్రమ బలోపేతమే గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పునాది" అని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

## కుల దూషణలు, మహిళా పోలీసు సిబ్బంది పట్ల అనుచిత ప్రవర్తనపై

**డీజీపీకి సమగ్ర నివేదికలు సమర్పించాలి**
**తెలంగాణ మానవ హక్కుల కమిషన్ ఆదేశం**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11: కుల ఆధారిత దూషణలు, మహిళా పోలీసు సిబ్బంది పట్ల అనుచిత ప్రవర్తనపై తెలంగాణ డీజీపీకి సమగ్ర నివేదికలు సమర్పించాలని




తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్
ఆదేశాలు జారీచేశారు. ఇటీవల జరిగిన రెండు సంఘటనలకు సంబంధించి దాఖలైన ఫిర్యాదులపై శుక్రవారం తెలంగాణ మానవ హక్కుల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రెండు ఫిర్యాదులపై తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, నివేదికలు సమర్పించాలని ఆదేశించింది. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, ఇతరులు చేసిన ఫిర్యాదులో, బీఆర్ఎస్
ఎంఎల్సీ తాత మధుసూదన్, దళిత సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను మీడియా సమక్షంలో అసభ్య పదజాలంతో దూషించినట్లు
ఫిర్యాదు దారు ఆరోపించారు. అలాగే, దళితులు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు చెందిన ఎర్రవెల్లి, సిద్దిపేట జిల్లా ఫామ్‌హౌస్ ఎదుట నిరసన నిర్వహించిన సమయంలో, బీఆర్ఎస్ నాయకురాలిగా పేర్కొన్న పావని గౌడ్ ఇతరులు పసుపు నీరు, పాలు చల్లి ప్రాంతాన్ని "శుద్ధి" చేసినట్లు, దళిత నిరసనకారులను అవమానకర పదజాలంతో దూషించినట్లు ఆరోపించారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు కోరారు. అదే విధంగా ఇందిరా శోభన్ చేసిన ఫిర్యాదులో, తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో జరిగిన నిరసన కార్యక్రమంలో కొంతమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీ-షర్టులు తొలగించి, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధుల్లో ఉన్న మహిళా పోలీసు సిబ్బంది సమక్షంలో అర్ధనగ్నంగా నిలబడినట్లు ఆరోపించారు. ఈ ప్రవర్తన మహిళా పోలీసు సిబ్బందికి ఇబ్బంది, మానసిక వేదన, అవమానాన్ని కలిగించడంతో పాటు వారి గౌరవం, భద్రతపై ప్రభావం చూపిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘటనపై విచారణ జరిపి, సీసీటీవీ ఇతర వీడియో దృశ్యాలను పరిశీలించి, బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు. రికార్డులో ఉన్న అంశాలను పరిశీలించిన అనంతరం, రెండు కేసుల్లోనూ తెలంగాణ రాష్ట్ర డీజీపీ నుంచి నివేదికలు కోరుతూ చైర్‌పర్సన్ షమీమ్ అక్తర్ ఆదేశాలు జారీ చేశారు. తదుపరి నివేదిక కోసం రెండు కేసులను వచ్చేనెల 9 వ తేదీ
వాయిదా వేశారు.

## అక్టోబరు 7న ఛలో అమరావతి నూతన కమిటీల పరిచయ సదస్సుకు తరలిరావాలి






**రాజపేట మండలం చల్లూరు గ్రామ నూతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ గ్రామ శాఖ నూతన కమిటీల ఎన్నిక**
**ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న బాటలో అసమానతలు లేని సమాజ నిర్మాణంకై పోరాడుదాం**
**ఆలేరు నియోజకవర్గ ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ**

ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు11: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మత దురంహకారం కుల వివక్షత సాఘీక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం జరిగే కర్తవ్య నిర్వహణకై జాతిని సమగ్ర అభివృద్ధి వైపు నడిపించే దిశగా క్షేత్రస్థాయిలో ఎమ్మార్పీఎస్ కమిటీల పునర్నిర్మాణం ఏర్పాటు చేయుటలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం చల్లూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎమ్మెసేఫ్ నూతన కమిటీ ఎన్నిక సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ సాధించిన అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ స్థాయిలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగల పేదరిక నిర్మూలన కోసం అదేవిధంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు లేని వ్యవస్థ కోసం భవిష్యత్తు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈ పోరాటానికి మాదిగలు మరింత శక్తివంతంగా సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ హాజరు కావడం జరిగింది. సమావేశం అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ వివరాలు:అధ్యక్షుడుగా ఎర్ర స్వామి మాదిగ,అధికార ప్రతినిధిగా గ్యార నాగరాజు మాదిగ,ప్రధాన కార్యదర్శిగా ఎర్ర శ్రీకాంత్ మాదిగ,
ఉపాధ్యక్షులుగా బొడ్డు ప్రేమ్ కుమార్ మాదిగ,కార్యదర్శిగా బడే మధు మాదిగ,సహాయ కార్యదర్శిగా కోట భాను మాదిగ,ప్రచార కార్యదర్శిగా ఇంజ వంశీ మాదిగ,ఎంఎస్పీ నూతన గ్రామ కమిటీ వివరాలు:అధ్యక్షులుగా బడే రాంచందర్ మాదిగ,అధికార ప్రతినిధిగా బడే వంశీ మాదిగ,
ప్రధాన కార్యదర్శిగా ఇంజ నాగరాజు మాదిగ, ఉపాధ్యక్షులుగా కోట పవన్ మాదిగ,కార్యదర్శిగా బడే శివ మాదిగ,సహాయ కార్యదర్శిగా కొండమడుగు జహంగీర్ మాదిగ,కార్యవర్గంగా బడే మహేందర్ మాదిగ,వల్లూరి స్వామి మాదిగ,గౌరవ సలహాదారులు గ్యార రాములు మాదిగ,కోట ఎల్లయ్య మాదిగ, బడే లక్ష్మయ్య మాదిగ,బడే నర్సింగ్ రావు మాదిగ,వల్లూరి యాదగిరి మాదిగ,ఎంఎస్ఎఫ్ కమిటీ అధ్యక్షులుగా బడే సన్నీ మాదిగ,అధికార ప్రతినిధిగా గ్యారా భరత్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా బడే సాయి మాదిగ,జిల్లా కమిటీకి గ్రామం నుండి బడే పరుశరామ్ మాదిగలు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు ఆలేరు నియోజకవర్గం ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు బీబీనగరం లక్ష్మణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాజాపేట మండల అధ్యక్షులు కోయ బాలరాజ్ మాదిగ,ఎంఎస్పీ రాజాపేట మండల అధ్యక్షులు ఇంజ బాలరాజ్ మాదిగ, ఎంఎస్పీ మండల అధికార ప్రతినిధి బడే ఎల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ రాజాపేట మండల అధికార ప్రతినిధి బొడ్డు సురేష్ మాదిగ,ఎంఎస్పీ మండల ఉపాధ్యక్షులు ఎర్ర పరుశురాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాజపేట మండల ఉపాధ్యక్షులు గ్యార యాదగిరి మాదిగ,ఎమ్మార్పీఎస్ రాజాపేట పట్టణ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ మాదిగ,సిరిపంగ కుమార్ మాదిగ,తదితరులు

## దళితులు, దళిత క్రిస్టియన్లను పావులుగా వాడుకోవడమే రేవంత్ రెడ్డి రాజకీయ వ్యూహంలి




**-కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిపై మేడే రాజీవ్ సాగర్ ఆగ్రహంలి**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11: దళితులు, దళిత క్రిస్టియన్లను రాజకీయ అవసరాలకు పావులుగా ఉపయోగించుకోవడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ వ్యూహమని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు దళితులు, దళిత క్రిస్టియన్లను పావులుగా వాడుకుని వారిని ఇబ్బందుల్లోకి నెట్టిన విషయం వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. శుక్రవారం బీఆర్ఎస్ భవన్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా మీద కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బాలకృష్ణన్ కమిషన్‌కు బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన ఎంపీ రవిచంద్ర, అర్ఎస్ ప్రవీణ్ కుమార్, మేడే రాజీవ్ సాగర్ గార్లను పంపి దళిత క్రైసవులకు ఎస్సీ హోదాఇవ్వాలని సమగ్ర నివేదిక అందజేశారన్నారు. కానీ నయవంచన కాంగ్రెస్ మాత్రం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలని ఎలాంటి నివేదిక ఇవ్వలేదన్నారు. ఈ సమావేశంలో గడ్డం సల్మాన్ రాజు లియో లివిస్, తాండ్ర మేఘన తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ అమరవీరుల సేవలు చిరస్మరణీయం.. డీజీపీ సీవీ ఆనంద్

**- అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి జూపల్లి**
**- అటవీ భూముల ఆక్రమణలను అడ్డుకునేందుకు కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో పనిచేయాలి**
**- అటవీ సిబ్బందికి ఆయుధాలు ఇవ్వాలి**





**హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్11:** సహజ వనరులు, అటవీ సంపద, వన్యప్రాణుల పరిరక్షణలో ప్రాణత్యాగం చేసిన అటవీశాఖ సిబ్బంది సేవలు చిరస్మరణీయమని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. అటవీ శాఖ పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా శు క్రవారం నెహ్రూ జూలాజికల్ పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అమరవీరులకు నివాళు లర్పించారు.

అక్రమ కలప రవాణా, వన్యప్రాణుల వేటను అడ్డుకునే క్రమంలో ప్రాణాలకు ముప్పు.. మంత్రి జూపల్లి కృష్ణారావు

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని విధాలా ఆదుకుంటామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. అటవీ సిబ్బంది ఆయుధాలు ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ తరపున డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని జూపల్లి తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తున్నామని, అవసరమైన సందర్భాల్లో పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అడవుల నరికివేత, అటవీ విస్తీర్ణం తగ్గిపోవడం గ్లోబల్ వార్మింగ్‌కు ప్రధాన కారణాల్లో ఒకటని మంత్రి పేర్కొన్నారు. కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులను పర్యాటకంగా ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు.

ప్రాణాలకు తెగించి విధులు

చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్‌కుమార్

అటవీ సిబ్బంది విధులు అత్యంత ప్రమాదకరమైనవని ఫారెస్ట్ చీఫ్ వినయ్‌కుమార్ అన్నారు. పెట్రోలింగ్ సమయంలో అక్రమ కలప రవాణాదారులు, వన్యప్రాణుల వేటగాళ్లు, ఇతర దుండగుల నుంచి సిబ్బందికి ప్రమాదం పొంచి ఉంటుందని తెలిపారు. అర్ధరాత్రి వేళల్లో వేటగాళ్లను పట్టుకునే క్రమంలోనూ సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.

23 మంది అటవీ సిబ్బంది ప్రాణత్యాగంలి: డిజిపి

ఈ సందర్భంగా డిజిపి సీవీ ఆనంద్ మాట్లాడుతూ.... ప్రతి ఏడాది సెప్టెంబర్ 11న అటవీ అమరవీరుల దినోత్సవాన్ని రాజస్థాన్‌లోని ఖేజర్లీ ప్రాంతంలో చెట్లను, పర్యావరణాన్ని కాపాడేందుకు1730 సంవత్సరం లో 363 మంది విష్ణోయి తెగ ప్రజలు ప్రాణత్యాగం చేసిన ఘటనకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోలీసుశాఖలో అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించినట్లుగానే.. అటవీశాఖ సిబ్బంది త్యాగాలను స్మరించుకునేందుకు ఈ రోజు ప్రత్యేకమని, ఇది భావోద్వేగంతో కూడిన రోజన్నారు.

వన్యప్రాణులు, అడవుల సంరక్షణలో 23 మంది అటవీశాఖ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని డీజీపీ తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 11న పాల్వంచలో ఎఫ్‌బీవో బానోతు నవీన్ వన్యప్రాణుల కోసం ఏర్పాటు చేసిన ఉచ్చులో చిక్కుకుని అటవీ, వన్య ప్రాణుల పరిరక్షణలో ప్రాణ త్యాగం నవీన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చిన్ననాటి నుంచే అటవీశాఖతో అనుబంధం

అటవీశాఖతో తనకు ఉన్న అనుబంధాన్ని డీజీపీ గుర్తు చేసుకున్నారు. తన తండ్రి 1953లో అటవీశాఖలో రేంజ్ ఆఫీసర్‌గా చేరి 35 ఏళ్లపాటు సేవలందించి 1988లో డీఎఫ్‌ఓగా పదవీ విరమణ చేశారని తెలిపారు. నక్సల్స్ ప్రభావం ఉన్న రోజుల్లో తన తండ్రి అటవీ శాఖలో పనిచేసేవారని, దీంతో ఫారెస్ట్ సిబ్బందితో అనుబంధం ఉంది అన్నారు. ఆ తర్వాత 1996లో బెల్లంపల్లిలో అదనపు ఎస్పీగా పనిచేస్తున్న సమయంలో తల్లిదండ్రులతో కలిసి చెన్నూరు చెక్‌పోస్ట్‌కు వెళ్లిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. దట్టమైన అడవులు పూర్తిగా కనుమరుగవడాన్ని చూసి తన తల్లిదండ్రుల కళ్లలో నీళ్లు తిరిగాయని తెలిపారు.

పర్యావరణ సమతుల్యతను కాపాడాలి

అడవులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డీజీపీ పేర్కొంటూ... మానవ తప్పిదాల కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. హిమాలయాల్లో చోటుచేసుకుంటున్న ప్రకృతి విపత్తులు, యూరప్‌లోని అడవుల్లో సంభవిస్తున్న అగ్నిప్రమాదాలు పర్యావరణ మార్పుల తీవ్రతను తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో అటవీ భూముల ఆక్రమణలను అడ్డుకుని అడవులను పరిరక్షించేందుకు కలెక్టర్లు, ఎస్పీలు, అటవీశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మిగిలి ఉన్న చిన్నచిన్న అటవీ ప్రాంతాలను కూడా భవిష్యత్ తరాల కోసం కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.

అటవీ సిబ్బందికి ఆయుధాలు

గతంలో నక్సల్స్ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహించే సమయంలో అటవీశాఖ సిబ్బంది వద్ద ఆయుధాలు ఉండేవి కావని డీజీపీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో అటవీశాఖ సిబ్బందికి అవసరమైన ఆయుధాలు అందిస్తే వారు మరింత సమర్థంగా విధులు నిర్వర్తించగలరని అన్నారు. పోలీసుశాఖ తరపున అటవీశాఖకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వైరా శాసనసభ సభ్యులు రాందాస్ నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ వినయ్‌కుమార్,టీజీఎఫ్‌డీసీ వైస్ చైర్మన్, ఎండీ సునీత ఎం. భగవత్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, సెక్రటరీ ప్రియాంక వర్గీస్, పోలీసు, అటవీ శాఖ అధికారులు, అమరవీరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ప్రసక్తే లేదు

**వ్యవసాయ పంప్‌సెట్లకు స్మార్ట్ మీటర్లు అమర్చమని 100 శాతం హామీ ఇస్తున్న**
**గత బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉదయ్ త్రైపాక్షిక ఒప్పందం చేసుకుంది**
**ఉదయ్ ఒప్పందానికి మించి ఒక్క అడుగు కూడా వేయం**
**సోలార్ విద్యుత్‌తో రైతులకు పగలు.. బ్యాటరీ, పంప్డ్ స్టోరేజ్‌తో రాత్రి కూడా సరఫరా**
**ఎల్ నినో ప్రభావంతో పెరిగిన విద్యుత్ వినియోగం**
**శాసనమండలిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 11:** వ్యవసాయ మోటార్లు, పంప్‌సెట్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భూమ్యాకాశాలు ఏకమైనా, ఎవరైనా ఒత్తిడి తెచ్చినా వ్యవసాయ పంప్‌సెట్లకు మీటర్లు అమర్చబోమని ఆయన శాసనమండలిలో తేల్చిచెప్పారు. రాష్ట్ర రైతాంగానికి, వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున 100 శాతం హామీ ఇస్తున్నానని అన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడతారంటూ రైతుల్లో అనవసర భయాలు, అపోహలు సృష్టించవద్దని కోరారు. వ్యవసాయ పంప్‌సెట్ల విషయంలో ప్రభుత్వం తన వైఖరిని ఇప్పటికే స్పష్టంగా వెల్లడించిందని, ఇందులో ఎలాంటి మార్పు ఉండదని ఆయన పేర్కొన్నారు.

ఉదయ్ ఒప్పందం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే..

వ్యవసాయ పంప్‌సెట్లకు మీటర్లు పెట్టాలన్న నిబంధన ఆర్డీఎస్ఎస్ లో లేదని భట్టి విక్రమార్క వివరించారు. అంతకుముందే గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంతో ఉదయ్ పథకం కింద త్రైపాక్షిక ఒప్పందం చేసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ, తెలంగాణ డిస్కమ్‌లు కలిసి ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయని చెప్పారు. 2017 జూన్ 30 నాటికి 100 శాతం డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డీటీ) మీటరింగ్ పూర్తి చేయాలని, 2018 డిసెంబర్ 31 నాటికి వ్యవసాయ వినియోగదారులు మినహా నెలకు 500 యూనిట్లకు పైగా విద్యుత్ వినియోగించే వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు అమర్చాలని, 2019 డిసెంబర్ 31 నాటికి నెలకు 200 యూనిట్లకు పైగా వినియోగించే వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని ఆ ఒప్పందంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఆ ఒప్పందంపై అప్పటి విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, టీఎస్పీడీసీఎల్ అప్పటి సీఎండీ జి. రఘుమారెడ్డి,

టీఎస్ఎన్పీడీసీఎల్ అప్పటి సీఎండీ ఎ. గోపాల్‌రావు సంతకాలు చేశారని వివరించారు.

ఆర్డీఎస్ఎస్ లో వ్యవసాయ మీటర్ల నిబంధన లేదు

ఆర్డీఎస్ఎస్ పథకంలో వ్యవసాయ పంప్‌సెట్లకు తప్పనిసరిగా మీటర్లు ఏర్పాటు చేయాలనే నిబంధన ఎక్కడా లేదని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను వినియోగించకుండా రాష్ట్రానికి గత ప్రభుత్వం నష్టం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఏటికేడు పెరుగుతోందని, ప్రస్తుతం డిమాండ్ దాదాపు రెట్టింపు స్థాయికి చేరిందని చెప్పారు. 15 వేల మెగావాట్ల సామర్థ్యానికి అనుగుణంగా గతంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ, సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్లపై ప్రస్తుతం 19 వేల నుంచి 20 వేల మెగావాట్ల వరకు డిమాండ్‌ను తట్టుకోవాల్సి వస్తోందన్నారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను ఆధునీకరించడంతోపాటు సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పనుల కోసం కేంద్ర ప్రభుత్వం ఆర్డీఎస్ఎస్ ద్వారా 60 శాతం గ్రాంట్ అందిస్తోందని, మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.

రైతులపై భారంలేని ఆధునీకరణ

ఆర్డీఎస్ఎస్ కింద చేపడుతున్న పనులు వ్యవసాయ పంప్‌సెట్లకు మీటర్లు పెట్టడం కోసం కాదని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం, నెట్‌వర్క్ విస్తరణ, ట్రాన్స్‌ఫార్మర్ల అప్‌గ్రేడేషన్, ాజూణాూ, ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లు, సెక్షనలైజర్లు, ఆటో రీ-క్లోజర్లు వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. లైన్‌లో ఎక్కడైనా విద్యుత్ సరఫరా నిలిచిపోయిన వెంటనే గుర్తించేలా ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఒక ప్రాంతంలో విద్యుత్ అంతరాయం ఏర్పడితే లైన్‌మన్ అనేక కిలోమీటర్లు వెళ్లి లోపాన్ని గుర్తించాల్సి వస్తోందని, కొత్త సాంకేతికతతో సబ్‌స్టేషన్, కంట్రోల్ రూమ్‌కే సమాచారం వెంటనే చేరుతుందని వివరించారు.

సెప్టెంబర్ 9న 19,543 మెగావాట్ల డిమాండ్

తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సెప్టెంబర్ 9న 19,543 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్ నమోదైందని తెలిపారు. ఇంత భారీ డిమాండ్‌ను ప్రస్తుత వ్యవస్థతోనే తట్టుకుని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నామని చెప్పారు. కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ అంచనాల ప్రకారం 2029--30 నాటికి రాష్ట్ర గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 24,624 మెగావాట్లకు, 2034--35 నాటికి 34,137 మెగావాట్లకు చేరే అవకాశం ఉందన్నారు. తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి, ట్రాన్స్‌మిషన్ సామర్థ్యాలను భారీగా పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం, సాఫ్ట్‌వేర్ పరిశ్రమలు, డేటా సెంటర్లు సహా ప్రతి ఉత్పత్తి రంగం విద్యుత్‌పై ఆధారపడి ఉందని, ఆర్థిక వ్యవస్థ విస్తరించాలంటే నాణ్యమైన విద్యుత్ సరఫరా కూడా అంతే వేగంగా పెరగాలని అన్నారు.

ఉదయ్ ఒప్పందానికి మించి ఒక్క అడుగు కూడా వేయం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉదయ్ త్రైపాక్షిక ఒప్పందంలో సంతకం చేసిన అంశాలకు మించి ప్రస్తుత ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్లడం లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వ్యవసాయ పంప్‌సెట్లకు మీటర్లు పెట్టే విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని స్పష్టంగా ప్రకటించిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులు బాగుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించే విధానాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. “అగ్రికల్చర్ పంప్‌సెట్లకు మీటర్లు పెట్టే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఇది చాలా స్పష్టం. కేటగారికల్‌గా చెబుతున్నాను. రైతులకు 100 శాతం హామీ ఇస్తున్నాను” అని భట్టి విక్రమార్క శాసనమండలిలో స్పష్టం చేశారు.

వ్యవసాయ పంప్‌సెట్లను సోలరైజేషన్ చేయడం ద్వారా విద్యుత్ వ్యయాన్ని తగ్గించడంతో పాటు రైతులకు మరింత మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. భవిష్యత్తులో బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకొచ్చి పగలు, రాత్రి రెండూ సోలార్ విద్యుత్‌ను వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. సోలార్ పంప్‌సెట్లతో పగటిపూట మాత్రమే విద్యుత్ అందుబాటులో ఉంటే రాత్రిపూట పరిస్థితి ఏమిటన్న ప్రశ్నకు స్పందిస్తూ.. “మీతో నేను ఏకీభవిస్తున్నాను. అయితే కొంతకాల వ్యవధిలో థర్మల్ పవర్‌తో పాటు సోలార్ విద్యుత్‌ను కూడా పెంచుకుంటూ ముందుకు వెళ్లకపోతే భవిష్యత్తులో ప్రజలపై విద్యుత్ భారం పడుతుంది” అని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సరఫరా చేస్తున్న విద్యుత్‌లో థర్మల్ పవర్ ప్రాజెక్టుల వాటా గణనీయంగా ఉందని పేర్కొన్నారు. ఆయా ప్రాజెక్టుల వ్యయాన్ని యూనిట్లకు విభజించి, యూనిట్ విద్యుత్‌కు అయ్యే ఖర్చును వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నామని వివరించారు. విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని ఎంత తగ్గించగలిగితే వినియోగదారులకు అంత తక్కువ ధరకే విద్యుత్‌ను అందించగలుగుతామని చెప్పారు.

తక్కువ ధరకే విద్యుత్ కోసం సోలార్

తక్కువ ధరకు అందుబాటులోకి వచ్చే సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవడంతో పాటు గ్రీన్ ఎనర్జీ వైపు వెళ్లాల్సిన అవసరం ఉందని ప్రపంచవ్యాప్తంగా సూచనలు వస్తున్నాయని భట్టి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని హరిత ఇంధనాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అదే సమయంలో వినియోగదారులకు తక్కువ ధరకే విద్యుత్‌ను అందించడం కూడా ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

29 లక్షల పంప్‌సెట్లకు రూ.14 వేల కోట్లు

రాష్ట్రంలో ఉన్న 29 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు సంబంధించి ఏటా రూ.14 వేల కోట్లను రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి ఇంధన శాఖకు చెల్లిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతులు చెల్లించాల్సిన విద్యుత్ బిల్లును ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందన్నారు. ఈ వ్యయాన్ని ఆదా చేసి, ఆ మొత్తాన్ని తిరిగి రైతుల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం వినియోగించగలిగితే రైతుల ఆదాయం పెంచేందుకు మరిన్ని అవకాశాలు ఉంటాయని చెప్పారు. అందుకే సోలరైజేషన్‌కు ముందుకొచ్చే రైతుల వ్యవసాయ పంప్‌సెట్లను రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతోనే సోలరైజ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవలం సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయడం మాత్రమే కాకుండా.. నాలుగు పిల్లర్లు వేసి కొట్టం లేదా విశ్రాంతి ప్రదేశంగా ఉపయోగించుకునేలా అరుగును కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అక్కడ పశువులు, మేకలను కట్టుకోవడంతో పాటు మధ్యాహ్నం సమయంలో రైతులు విశ్రాంతి తీసుకునేలా దీనిని రూపొందిస్తున్నామని వివరించారు.

ఎల్‌నినో’ ప్రభావంతో పెరిగిన విద్యుత్ వినియోగం

పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ‘ఎల్‌నినో’ ప్రభావంతో వేడిగాలులు వీచి, రుతుపవనాలు దూరంగా వెళ్లడం వల్ల వర్షాలు తగ్గిపోయాయని వివరించారు. ఈ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందన్నారు. వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలమట్టాలు పడిపోయాయని, ఫలితంగా వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని తెలిపారు. గతంలో 9,000 నుంచి 10,000 మెగావాట్లుగా ఉన్న రాష్ట్ర విద్యుత్ డిమాండ్ ఒక్కసారిగా 19,000 నుంచి 20,000 మెగావాట్లకు పెరిగిందని వెల్లడించారు. ఆరు నెలల్లో కొత్త థర్మల్ పవర్ ప్రాజెక్టులు లేదా పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను నిర్మించడం సాధ్యం కాదని చెప్పారు. అయినప్పటికీ ఎంత పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చయినా విద్యుత్‌ను కొనుగోలు చేసి రాష్ట్ర ప్రజలకు, రైతులకు నిరంతరాయంగా సరఫరా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

## రైతులు డిజిటల్ పంట నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆత్మకూరు క్లస్టర్ రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన పంటల వివరాల నమోదు (డిజిటల్ పంట సర్వే) కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి బి. రాజశేఖర్ తెలిపారు. ప్రభుత్వం నియమించిన పంట నమోదు సిబ్బంది రైతుల పొలాలను సందర్శించి రైతు సాగు చేస్తున్న పంట, సర్వే నంబర్, సాగు విస్తీర్ణం మరియు ఇతర వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా సన్న రకాల వరి సాగు చేస్తున్న రైతులు తాము సాగు చేస్తున్న వరి రకం మరియు సాగు విస్తీర్ణాన్ని పంట నమోదు సిబ్బందికి ఖచ్చితంగా తెలియజేయాలని, పంట నమోదులో నమోదైన వివరాల ఆధారంగానే సన్న రకాల వరికి ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ.500 బోనస్ అందించే ప్రక్రియలో పరిగణన జరుగుతుందని తెలిపారు. అలాగే పంట నమోదు వివరాల ఆధారంగానే ప్రభుత్వం పంటల ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందువల్ల రైతులు పంట నమోదు సిబ్బంది తమ గ్రామానికి వచ్చినప్పుడు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి, తాము సాగు చేస్తున్న పంటకు సంబంధించిన సరైన వివరాలను తెలియజేసి పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. పంట నమోదు చేయించుకోవడం ప్రతి రైతుకు ఎంతో ముఖ్యమైనదని, ఇప్పటివరకు తమ పంట వివరాలను నమోదు చేయించుకోని రైతులు సంబంధిత పంట నమోదు సిబ్బందిని సంప్రదించి వెంటనే నమోదు చేయించుకోవాలని కోరారు. పంట నమోదు కార్యక్రమానికి సంబంధించి ఏవైనా సందేహాలు, సమస్యలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే సమీప రైతువేదికను సంప్రదించాలని తెలిపారు. పంట నమోదు చివరి తేదీ 30-09-2026 అని, గడువులోగా ప్రతి రైతు తమ పంట వివరాలను నమోదు చేయడం జరుగుతుందని వ్యవసాయ విస్తరణ అధికారి బి రాజశేఖర్ రైతులు నమోదు చేయించుకోవాలని కోరారు.

## 70వ ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభించిన సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు11:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు మండల స్థాయి పాఠశాలల ఎస్జీఎఫ్ క్రీడోత్సవాల సెలక్షన్స్ ఘనంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొని రాష్ట్ర మరియు జాతీయస్థాయిలలో రాణించి మోటకొండూరు మండలానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మోటకొండూర్ ఎస్సై బి కుమారస్వామి ఖోఖో పోటీలు ప్రారంభించి విద్యార్థులను క్రీడాకారులను ఉత్సాహపరిచారు.క్రీడాకారులు క్రమశిక్షణ పట్టుదల అలవర్చుకోవాలని అన్నారు.





మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని కోరారు. క్రీడాకారులు నిరంతర సాధన చేస్తూ మంచి క్రీడాకారులుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. వాలీబాల్ పోటీలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాల గంగాధర్ రెడ్డి,ముత్తిరెడ్డిగూడెం ప్రధానోపాధ్యాయులు ఎండి గఫార్,మాటూరు ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.మండల ఫిజికల్ డైరెక్టర్ లు నాతి మల్లేశం,కే నాగరాజు,రజిత, గోపాల్ ,ఉపాధ్యాయ బృందం కే రాజగోపాల్, బి ప్రభాకర్ రెడ్డి, ఏ భాగ్యశ్రీ, ఎం భవాని, యాస రాజశేఖర్ రెడ్డి,ఎన్ సుధారాణి, జి విశ్వరూపం, శ్రవణ్ కుమార్, ఫరూక్, రమేష్, రేణుక పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ జిల్లా కమిటీకి ఎన్నికైన మోరిగాడి పృద్వి ,యాసారపు ప్రసాద్

**డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్**





**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు11:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో సెప్టెంబరు9,10తేదీల్లో జరిగిన డివైఎఫ్ఐ మూడవ జిల్లా మహాసభలలో ఆలేరు పట్టణానికి చెందిన డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు యాసారం ప్రసాద్,మొరిగాడి పృథ్విలు జిల్లా కమిటీకి ఎన్నికైనట్టు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు ప్రాంతంలో డివైఎఫ్ఐకి పూర్వ వైభవం వచ్చే విధంగా ఈ ప్రాంతంలో బలమైన యువజన ఉద్యమం నిర్మించాలని యువజన సమస్యలతో పాటు నిరుద్యోగంపై పోరాటం నిర్వహించి యువజన సమస్యల పరిష్కారం కోసం ఈ నాయకత్వం కృషి చేయాలని కోరారు.నూతనంగా జిల్లా కమిటీకి ఎన్నికైన మోరిగాడి పృద్వి,యాసరపు ప్రసాదులు ఈ ప్రాంతంలో బలమైన యువజన ఉద్యమం నిర్మాణం కొరకు యువతను గంజాయి బిట్ కాయిన్ లాంటి వ్యసనాలకు దూరంగా ఉంచే విధంగా సామాజిక ఉద్యమాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ సాంకేతిక బదిలీలో న్యాయపరమైన అంశాలు అత్యంత కీలకం

**-- అంతర్జాతీయ న్యాయవాది డాక్టర్ కరణం రాజేష్ కుమార్**

**అనలిటికా ల్యాబ్ ఇండియా కాన్ఫరెన్స్‌లో వివిధ దేశాల ప్రతినిధులతో చర్చలు**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11:** అంతర్జాతీయ స్థాయిలో ఒక దేశం నుంచి మరో దేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేసే ప్రక్రియలో న్యాయపరమైన అంశాలు అత్యంత కీలకమని అంతర్జాతీయ న్యాయవాది, ఇంటర్నేషనల్ లీగల్ ప్రాసెసింగ్ యూనిట్ (ఐఎల్‌పీయూ) డైరెక్టర్ డాక్టర్ కరణం రాజేష్ కుమార్ అన్నారు.

హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో నిర్వహించిన అనలిటికా ల్యాబ్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞానం, మేధో సంపత్తి హక్కులు, పేటెంట్ హక్కులు, పరిశోధన--అభివృద్ధి, అంతర్జాతీయ వాణిజ్యం, వాటికి సంబంధించిన న్యాయపరమైన అంశాలపై వివిధ దేశాల ప్రతినిధులతో చర్చించారు.

భారతదేశం శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందాలంటే ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం ఎంతో ముఖ్యమని డాక్టర్ రాజేష్ కుమార్ పేర్కొన్నారు. అదే సమయంలో భారతదేశంలో అభివృద్ధి చేసిన సాంకేతికతను ఇతర దేశాలకు తీసుకెళ్లడం ద్వారా భారతీయ పరిశోధకులు, పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లు, వ్యాపార సంస్థలకు అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

అయితే ఒక దేశం నుంచి మరో దేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడం కేవలం వ్యాపార ప్రక్రియ మాత్రమే కాదని, ఇందులో మేధో సంపత్తి హక్కులు, పేటెంట్లు, లైసెన్సింగ్, సాంకేతిక యాజమాన్యం, గోప్యత, వ్యాపార రహస్యాలు, చెల్లింపులు, బాధ్యతలు, వివాద పరిష్కారం, ఇతర దేశాల చట్టాలు వంటి అనేక అంశాలు ఉంటాయని వివరించారు.

అంతర్జాతీయ సాంకేతిక బదిలీ ఒప్పందాల్లో సాంకేతికతపై అసలు యాజమాన్య హక్కులు ఎవరివి, పేటెంట్ హక్కులు ఎవరి వద్ద ఉంటాయి, ఏ దేశంలో ఎంతకాలం దాన్ని ఉపయోగించవచ్చు, ఇతరులకు తిరిగి బదిలీ చేసే హక్కు ఉందా, లైసెన్స్ నిబంధనలు ఏమిటి, రాయల్టీలు మరియు ఇతర చెల్లింపులు ఎలా జరగాలి వంటి అంశాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు.

అదేవిధంగా గోప్యత నిబంధనలు, వ్యాపార రహస్యాల పరిరక్షణ, ఒప్పంద ఉల్లంఘనకు పరిహారం, నష్టపరిహారం, ఒప్పంద రద్దు, వివాద పరిష్కారం, ఆర్బిట్రేషన్, వివాదం తలెత్తినప్పుడు ఏ దేశ చట్టాలు వర్తించాలి, ఏ కోర్టుకు న్యాయ పరిధి ఉండాలి వంటి అంశాలపై ముందుగానే స్పష్టమైన ఒప్పందం ఉండటం చాలా అవసరమని తెలిపారు.

విదేశాల నుంచి భారతదేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకువచ్చే సంస్థలు సంబంధిత పేటెంట్ యాజమాన్యం, మేధో సంపత్తి హక్కులు, లైసెన్సింగ్ పరిమితులు, ప్రభుత్వ అనుమతులు, విదేశీ మారక నియంత్రణలు, పన్నులు, డేటా రక్షణ, పోటీ చట్టాలు తదితర నిబంధనలను న్యాయపరంగా పరిశీలించిన తర్వాతే ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు.

అదేవిధంగా భారతదేశంలో అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని విదేశాలకు బదిలీ చేసే భారతీయ సంస్థలు తమ పేటెంట్లు, ఆవిష్కరణలు, డిజైన్లు, బ్రాండ్లు, సాఫ్ట్‌వేర్, పరిశోధన ఫలితాలు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార రహస్యాలను ఆయా దేశాల చట్టాలకు అనుగుణంగా ముందుగానే రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

"భారతదేశ పురోగతికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంత అవసరమో, అంతర్జాతీయ స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేసే సమయంలో భారతీయ సంస్థల హక్కులు, పెట్టుబడులు, ఆవిష్కరణలు, వ్యాపార ప్రయోజనాలకు న్యాయపరమైన రక్షణ కల్పించడం కూడా అంతే అవసరం" అని డాక్టర్ కరణం రాజేష్ కుమార్ పేర్కొన్నారు.

పరిశోధన--అభివృద్ధి, ఆవిష్కరణలు, సాంకేతిక బదిలీ, మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ సమన్వయంతో ముందుకు సాగితే భారత్ ప్రపంచ శక్తిగా, ఆర్థిక శక్తిగా మరింత వేగంగా ఎదగగలదని ఆయన అభిప్రాయపడ్డారు.

కాన్ఫరెన్స్‌లో భాగంగా దక్షిణ కొరియా, సింగపూర్, చైనా, అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా దేశాలకు చెందిన వివిధ ప్రతినిధులతో సాంకేతిక బదిలీ, మేధో సంపత్తి హక్కులు, పేటెంట్ హక్కులు, అంతర్జాతీయ సాంకేతిక సహకారం, న్యాయపరమైన అంశాలపై డాక్టర్ కరణం రాజేష్ కుమార్ చర్చించారు.

విస్తృత న్యాయ అనుభవం కలిగిన చీఫ్ లీగల్ అడ్వైజర్ రాపోలు భాస్కర్ సహకారంతో ఇంటర్నేషనల్ లీగల్ ప్రాసెసింగ్ యూనిట్ (ఐఎల్‌పీయూ) భారతీయ సంస్థలతో పాటు అంతర్జాతీయ సంస్థలకు సాంకేతిక బదిలీ, మేధో సంపత్తి హక్కులు, పేటెంట్ హక్కులు, అంతర్జాతీయ ఒప్పందాలు, న్యాయపత్రాల రూపకల్పన, అంతర్జాతీయ వ్యాపార చట్టాలకు సంబంధించిన అంశాల్లో న్యాయ సలహాలు అందిస్తోంది.

ఈ కార్యక్రమంలో షార్ని, వంశిక, ముఖేష్, శ్రీరామ్ పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర మొబైల్ ఫోన్ దొంగల ముఠా అరెస్ట్..





**సీసీటీవీ ఆధారంగా గుర్రంగూడలో ముఠా గుట్టురట్టు.. మరో నిందితుడు పరారీలో..**

**సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11 :** రద్దీ ప్రాంతాల్లో ప్రజల దృష్టిని మరల్చి మొబైల్ ఫోన్లు చోరీ చేస్తున్న ఆరుగురు సభ్యుల అంతర్రాష్ట్ర ముఠాను వారాసిగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. గుర్రంగూడ రోడ్ నంబర్ 9లో ఈ నెల 10న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 22 దొంగిలించిన మొబైల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు రాజ్‌కుమార్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు వారసిగూడ సీఐ రాజేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 6న ఉదయం 10:53 గంటల సమయంలో రామ్ నగర్ లోని మెడిప్లస్ మెడికల్ షాప్ సమీపంలో కూరగాయలు కొనుగోలు చేస్తున్న ఓ వ్యక్తి దృష్టిని నిందితుల్లో ఒకరు టమోటాలు చూపిస్తూ మరల్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదు దారుడు కిందకు వంగిన సమయంలో అతని మొబైల్ ను అపహరించి, మరో వ్యక్తితో కలిసి మోటార్ సైకిల్ పై పరారైనట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా టీజీ 07 క్యూ 3263 నంబర్ గల ద్విచక్ర వాహనం గుర్తించారు. దాని ఆధారంగా నిందితుల ఆచూకీని గుర్తించి అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో అంబటి జోనాథన్ అలియాస్ జన్నత్, ప్రధాన్ కల్యాణ్, తోట దుర్గాప్రసాద్, మేక యేసు, మేకల అజయ్, దాస్ బుల్లు అలియాస్ గుల్లు ఉన్నారు. వీరిపై వివిధ పోలీస్ స్టేషన్ లలో గతంలోనూ పలు క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కేసును చిలకలగూడ డివిజన్ ఏసీపీ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ జి. రాజేందర్ గౌడ్, ఎస్ఐ కె. రామ చంద్ర రెడ్డి, వారాసిగూడ పీఎస్ క్రైమ్ టీమ్ సమన్వయంతో నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

# విద్య జీవితాన్ని మారుస్తుంది

**విద్య వ్యవస్థ లో సమూల మార్పులు**

**మా హయాంలో విద్యకు అధిక నిధులు**

**-శాసన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11:** తెలంగాణ విద్యా విధానంపై సభలో చర్చ జరగడం ఒక శుభ పరిణామం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సభ్యుల సూచనలపై సమీక్షించి తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని శాసనసభలో ముఖ్యమంత్రి తెలిపారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రెండు అంశాలను ప్రాధాన్యతగా తీసుకున్నారని ముఖ్యమంత్రి వివరించారు. దేశంలోని ఏ విద్యా సంస్థ అయినా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వేసిన పునాదులపైనే నిర్మితమైందన్నారు. ఇప్పుడున్న చాలా యూనివర్సిటీలు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసినవే అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

విద్య ఒక్కటే మన జీవితాల్లో వెలుగును తీసుకొస్తుందని సంపూర్ణంగా నమ్ముతున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీపెక్ సర్వే నిర్వహించిందని... అందులో సామాజిక వెనుకబాటుకు ఆస్తులు అంతస్తులు కాదు... విద్య లేకపోవడమే సామాజిక వెనుకబాటు తనానికి కారణమని సర్వేలో వెల్లడైందన్నారు. ప్రపంచంతో పోటీ పడాలంటే విద్య విధానంలో తీసుకు రావాల్సిన అంశంపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానం రూపొందించేందుకు విద్య కమిషన్ ను ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. విద్యా కమిషన్ అందించిన రిపోర్ట్ ను పరిశీలించేందుకు కేకే నేతృత్వంలో ఒక కమిటీని నియమించామని చెప్పారు. మీ సూచనలు, సలహాలను కేశవరావు కి అందిస్తే ప్రభుత్వం స్వీకరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. విద్య కోసం 15 శాతానికి బడ్జెట్ ను పెంచడమే మా లక్ష్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పూర్తిస్థాయి విద్యా శాఖ మంత్రి లేదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి అంటున్నారు. ముఖ్యమంత్రి ఆ శాఖను నిర్వహిస్తున్నారంటే ఆది అత్యంత ప్రధానమైనదని అర్థం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా తాను ఎడ్యుకేషన్ సమీక్ష చేస్తే మొత్తం సిస్టమ్ వచ్చి సమీక్షలో ఉంటుందనే విషయం సభ్యుడికి తెలియకపోవడం బాధాకరం అన్నారు. నాకు విద్యాశాఖపై ఒక ప్యాషన్ ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2023-24 బడ్జెట్ లో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా శాఖ కు రూ.19,093 కోట్లు కేట్లయిస్తే.. మా ప్రభుత్వం 2024-25 బడ్జెట్ లో రూ.21,292 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. 2025-26 బడ్జెట్ లో ఆ మొత్తాన్ని రూ.23,108 కోట్లకు, 2026-27 బడ్జెట్ లో రూ.26,647 కోట్లకు పెంచాం. కేవలం మూడేళ్లలో విద్యా శాఖ బడ్జెట్ ను రూ.7,554 కోట్లకు పెంచామని ముఖ్యమంత్రి చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55 రోజుల్లోనే 10,006 మంది టీచర్ల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.

చిన్న ఆరోపణ లేకుండా ఉద్యోగ నియామకాలు పూర్తి చేశాం. గత ప్రభుత్వం పదేళ్లలో కేవలం 7857 మంది టీచర్లను నియమించారని గుర్తు చేశారు.

జెన్ ఆల్ఫా, జెన్ బీటా తరానికి కూడా దృష్టిలో ఉంచుకుని విద్యా విధానం తీసుకొస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, తలరాతలు మార్చేది విద్యా అని నమ్మి విద్యా శాఖ నా దగ్గర పెట్టుకున్నా అని స్పష్టం చేశారు. కొన్నిసార్లు కొన్ని నిర్ణయాలు చేసినపుడు కొన్ని వివాదాలు జరుగుతాయని, అలాంటిదే పాలిటెక్నిక్ కాలేజీలకు సంబంధించిన జీవో నెం.97 అని ముఖ్యమంత్రి అన్నారు. తాను విద్యా శాఖ మంత్రిగా బాధ్యత తీసుకున్నాక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 86 వేల మంది పెరిగారని.. ఇది విద్యా శాఖ మంత్రిగా నా పనితీరుకు నిదర్శనం అని ముఖ్యమంత్రి

# మోత్కూర్ మున్సిపల్ పరిధిలో పలు సమస్యలపై కమిషనర్ కు వినతి పత్రం అందచేత



**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు11:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలోని పలు సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున వినతిపత్రం మోత్కూరు మున్సిపాలిటీ కమిషనర్ కు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ మాట్లాడుతూ మోత్కూర్ మున్సిపాలిటీలో స్మశానవాటికలో వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్మశాన వాటిక దగ్గర పెద్దమ్మ గుడి నుండి బిక్కేరు వాగు వరకు 20 ఫీట్ల రోడ్డు సిసి రోడ్డు నిర్మించాలని అలాగే అన్ని వార్డులలో దోమలు విపరీతంగా ఉండి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్నందున దోమల వ్యాక్సిన్ డ్రైనేజీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అలాగే కోతుల సమస్య నుండి శాశ్వత పరిష్కారం కనుగొనాలని వడ్డెర కాలనీ నుండి సుందర కాలనీ వరకు కరెంటు స్తంభాలు వేశారు కానీ లైట్లు వేయలేదని తక్షణమే లైట్లు వేయించలని బుజలాపురంలో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని అట్లాగే కుక్కల బెడద నుండి మోత్కూర్ మున్సిపాలిటీ ప్రజలను రక్షించాలని వినతి పత్రం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గీతా పనివారాల సంఘం అధ్యక్షులు చాపల అంజయ్య,సిపిఐ పట్టణ కార్యదర్శి బి ఉప్పలయ్య,పుల్కరం మల్లేష్, చేనేత సహకార సంఘం కోశాధికారి పోచం కన్నయ్య, తాడూరు లక్ష్మీ నరసయ్య, బీసీ సంఘం అధ్యక్షులు పెండే వెంకటేశ్వర్లు, గొలుసుల యాదగిరి,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు జంగా నరసయ్య, పురుగుల కృష్ణ, ఆర్ నరేష్, జీ చంద్రయ్య,పి పి యాదగిరి, వి వెంకన్న, పురుగుల రవి, తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సెప్టెంబర్ 5 న డా.సర్వేపల్లి రాధాకృష్ణ జన్మ దినం పురస్కరించుకొని శుక్రవారం రోజు మండలంలోని 17 మంది మండల ఉత్తమ ఉపాధ్యాయులకు మండల పరిషత్ కార్యాలయము ఆత్మకూరు(ఎం)నందు సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ వి.లావణ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నత మైనదని తల్లిందండ్రులు జన్మ నిస్తే గురువులు జీవితాన్ని ఇస్తారని తాము ఈరోజు ఈ స్థాయిలో ఉండడానికి గురువులె కారణమని తెలిపారు. ఎంపీడీఓ జె.రాములు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి పేదవారు అని వారిని విద్యావంతులుగా తీర్చి దిద్దివలసిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని అన్నారు.మండల విద్యాధికారి పి.వెంకటరాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తల్లిదండ్రుల తరువాత మొదటి గురువు ఉపాధ్యాయుడే అని తమ దగ్గర విద్యను అభ్యసించిన ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి స్థిరపడి నప్పుడు మొదటగా సంతోషించే వ్యక్తి ఉపాధ్యాయుడేనని తెలిపారు. స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ సన్మానం అవార్డ్ గురువు యొక్క బాధ్యతను ఇంకా పెంచుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి,ధనలక్ష్మి,మాక్సూద్ అలీ, రాంబాబు,వెంకట్ నర్సయ్య, పద్మ ,సూపరింటెండెంట్ వెల్మినేటీ లోకేశ్వర్ రెడ్డి, మండలంలోని ఉపాధ్యాయ సంఘ బాద్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# మునిపంపుల హై స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం మరియు ముందస్తు వినాయక చవితి వేడుకలు

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు11:**





యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల హై స్కూల్లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం మరియు ముందస్తు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వందే మాతరం ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు తమకు విద్యానందించే ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయుల విలువైన సూచనలను ఆసక్తిగా విన్నారు.అదే విధంగా పాఠశాలకు 3 రోజులు సెలవులు రావడంతో పర్యావరణ హితమైన మట్టి వినాయకుణ్ణి విద్యార్థులే తయారు చేసి ముందస్తు వినాయక చవితిని ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల హెచ్ఎం దొడ్డి స్వామి విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ గురువులు అందించే విలువలతో కూడిన విద్యను పొంది గొప్పగా ఎదగాలని,నైతిక విలువలు పెంపొందించుకోవాలని పర్యావరణంను పరిరక్షించుకోవాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. వందేమాతరం ఫౌండేషన్ వాలాంటీర్ గాదె పారిజాత, పాఠశాల శ్రేయోభిలాషి మన్నె పద్మా రెడ్డి,ఎఎపీఎస్ చైర్మన్ బతిని వెంకటమ్మ, ఉపాధ్యాయులు తిరుమల రెడ్డి,వెంకటేశ్వర్లు,మనోహర్ , వసంత,ఎ మంజుల, త్రివేణి ప్రసాద్ ,జి మంజుల, సరోజ, పాల్వంచ హరికిషన్, నాగలక్ష్మి , శ్రీశైలం, సునీత, ఆఫీస్ సిబ్బంది రాకేష్, జాకీర్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిసిన పిఎసిఎస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజు ఆత్మకూరు (ఎం)పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి హైదరాబాదులోని మినిస్టర్ కోటర్స్ లో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఐలయ్య సమక్షంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్ ,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి మరియు ఆత్మకూరు పట్టణ ఎన్ఎస్యూఐ నాయకులు పైల్ల

# మృతురాలు లక్ష్మమ్మ కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం

**తల్లిదండ్రులు జ్ఞాపకార్థం అందచేసిన బచ్చు రాధా కిషన్**



**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు11:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సోమనబోయిన లక్ష్మమ్మ మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కీర్తిశేషులు బచ్చు అండమ్మ రాజయ్య వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు బచ్చు రాధాకిషన్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం ముత్తమ్మ, ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్,జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్,మాజీ సర్పంచ్ ఉప్పల నరసింహ,మండల నాయకులు మోతె యాదగిరి రెడ్డి,విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరేళ్ల మణికుమార్, సాంస్కృతిక విభాగం మండల కార్యదర్శి ఎల్లంకి స్వామి, నాయకులు బాషా బోయిన యాద మల్లయ్య, బూరుగు భాషయ్య, హనుమంతుల కుమార్ ,నిమ్మల రవి, అచ్చంతల శీను, బోయిని సత్తయ్య, కూరెళ్ళ బిక్షమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిండి మండల స్థాయి స్కూల్ గేమ్స్,క్రీడాకారుల ఎంపిక



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల/ కళాశాలలో శుక్రవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ నిర్వహించారు.ఈ క్రీడలలో భాగంగా కబడ్డీ,కోకో,వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ విభాగాలలో అండర్ 14 అండర్ 17 గర్ల్స్ అండ్ బాయ్స్ క్రీడాకారుల ఎంపికను డిండి ఎంఈఓ నరసింహ,డిండి సర్పంచ్ రవి ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి,,జెడ్పి హై స్కూల్ హెచ్ఎం గీతాంజలి రెడ్డి పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారుల ఉద్దేశించి మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ,క్రీడలకు ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.క్రీడల వల్ల క్రమశిక్షణ, దేహ దారుద్యము పెంపొందించుకోవచ్చని, చదువుతోపాటు,క్రీడల్లో విద్యార్థులు రాణించాలని అన్నారు.సర్పంచ్ రవి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు పట్ల శ్రద్ధ వహించి, భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా రూపుదిద్దుకోవాలని ,జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు.ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యాన్ని ,క్రమశిక్షణను పెంపొందించుకోవచ్చని, తద్వారా మంచి క్రీడాకారులుగా రూపుదిద్దుకోవాలని అన్నారు. విద్యపై విద్యార్థులు శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిండి ఉపసర్పంచ్ కౌసర్ రషీద్, మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య, శ్రీను,ఇద్దయ్య, జ్యోతి ,శ్రీనివాస్ ,నవనీత, జ్యోతి ,ఎస్ఓ లక్ష్మి ,తదితరులు ,క్రీడాకారులు పాల్గొన్నారు.

## స్కిల్ ఎడ్యుకేషన్ లో తూర్పు గంగవరం జడ్పీ పాఠశాల ప్రభంజనం.



విద్యార్థులలో విద్యుత్ తో పాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా అమలు చేస్తున్న స్కిల్ ఎడ్యుకేషన్ లో తూర్పు గంగవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మార్చి నెలలో నిర్వహించిన ఒకేషనల్ విద్య పరీక్షలు ఫలితాలు మార్కుల మెమొలు విడుదల కాగా పాఠశాలకు చెందిన మొత్తం 43 ఇండియా విద్యార్థులు పరీక్షలకు హాజరై 43 మంది ఉత్తీర్ణులయ్యారు. దీంతో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణతను సాధించింది. స్కిల్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల పైనే కాకుండా ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే వృత్తి నైపుణ్యాలు ప్రాక్టికల్ నాలెడ్జ్ పని పట్ల అవగాహన కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై శిక్షణ అందుతుంది. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి వివిధ రంగాలకు సంబంధించిన ప్రాథమిక నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా ఉన్నత విద్యుత్ తో పాటు ఉద్యోగ అవకాశాలు సిద్ధమవుతున్నరు. తూర్పు గంగారం పాఠశాలలో నిర్వహిస్తున్న ఒకేషనల్ విద్యలో బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన విభాగంలో నలుగురు విద్యార్థులు 100కి వంద మార్కులు హెల్త్ కేర్ విభాగాలు ఇద్దరు విద్యార్థులు 100కు 100 మార్కులు సాధించడం విశేషం. మొత్తంగా ఆరుగురు విద్యార్థులు పూర్తి మార్కులు సాధించడం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రుల ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైయస్సార్ కె ప్రసాద్ విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలు పాఠశాలలకు గర్వకారణమని ఒకేషనల్ విద్య ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందిస్తూ భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకునేలా తీర్చి దిద్దుతామన్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ సీనియర్ ఉపాధ్యాయులు పవన్ కుమార్ రెడ్డి పాఠశాల ఓకేషనల్ ట్రైనర్ లు వై. అంజిబాబు సి.హెచ్ దావీదు మరియు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## పాశం ప్రభాకర్ రెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు11:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాశం ప్రభాకర్ రెడ్డి మరణించిన విషయం తెలుసుకొని వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కొలనుపాక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పణ




**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు11:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొలాల అమాస్య సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆర్యవైశ్య ఆలేరు మండల సంఘం అధ్యక్షులు నాగబండి మధుసూదన్ గుప్తా పుట్టినరోజు సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరు రమేష్, ఉపాధ్యక్షులు దిడిగం అంజయ్య, ప్రధాన కార్యదర్శి కాశెట్టి శ్రవణ్ కుమార్, మిరియాల ఉమేష్, దిడిగం సందీప్, దిడిగం సతీష్, గాండ్ల రాజయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిసిన పిఎసిఎస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి



**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు11:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజు ఆత్మకూరు (ఎం)పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి హైదరాబాదులోని మినిస్టర్ కోటర్స్ లో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్లా ఐలయ్య సమక్షంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్ ,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి మరియు ఆత్మకూరు పట్టణ ఎన్ఎస్యూఐ నాయకులు పైల్ల మహేష్ పాల్గొన్నారు.

## అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

**ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగాను వైభవంగాను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి.

వేడుకలకు హాజరైన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కలకొండ రవీందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

విద్యార్థులందరూ మంచి లక్ష్యాలను ఎన్నుకొని ఆ లక్ష్య సాధన కోసం అధ్యాపకుల సలహాలు సూచనలు తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.జీవితంలో మంచి ఉన్నతమైన స్థానంలో నిలవాలని,ప్రభుత్వం కల్పించిన అన్ని మౌలిక సదుపాయాలు ఉపయోగించుకొవాలని సూచించారు. ఉన్నత ఫలితాలు సాధించి కళాశాలని రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండెల సుజాత కిషన్ హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వ

## వివిధ కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్





**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు11:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రం మాజీ సర్పంచ్ పల్లె రమాదేవి భర్త పల్లె ఉప్పలయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించినారు.అనంతరం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పాశం ప్రభాకర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. అనంతరం అడ్డగూడూరు మండలంలో సన్నిహితుడు బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిక్షపతి తల్లి కోక సోమక్క ఇటీవల మరణించడంతో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్,వారితో పాటు మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి,అడ్డగూడూరు సర్పంచ్, ఉప సర్పంచ్, చౌవుళ్ళ రామారం సర్పంచ్ మరియు ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కూరెళ్ల వీర పెద్దలు పార్థివదేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి



**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు11:**
యాదాద్రి భువనగిరి జిల్లా
మోత్కూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ కూరెళ్ల వీర పెద్దలు గురువారం రోజు గుండెపోటుతో మరణించడం జరిగింది.వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పోన్నెబోయిన మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు.

## హైమావతికి ఓయూ నుంచి డాక్టరేట్..

**రసాయన శాస్త్రంలో పరిశోధనకు పట్టా.. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా స్వీకరణ..**

**సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11 :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మండలానికి చెందిన ఎస్. హైమావతి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ సాధించారు. హైదరాబాద్ లోని ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా, ఓయూ వీసీ ప్రో. కుమార్ చేతుల మీదుగా ఆమె డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. డా. ఆలియా పర్యవేక్షణలో ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో "డాకింగ్ స్టడీస్ అండ్ టెట్రాజోలు డేరివేటివ్స్" అనే అంశంపై ఆమె పరిశోధన చేశారు. పేదరికం నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ పట్టుదలతో విద్యను కొనసాగిస్తూ ఉన్నత స్థాయికి ఎదిగిన హైమావతి, తన గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చారని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మిత్రులు పేర్కొన్నారు. డాక్టరేట్ సాధించిన సందర్భంగా ఆమెకు పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.





# కనిష్టాల నుంచి 620 పాయింట్లు కోలుకున్నా నష్టాలు తప్పలే

## Stock market

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాలతో ముగిశాయి. ఉదయం భారీ నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో కోలుకున్నాయి. ముఖ్యంగా ఐటీ, ఎఫ్ఎంసీజీ, బ్యాంక్ స్టాక్స్ లో కొనుగోళ్ల మద్దతుతో భారీగా రికవరీ అయ్యాయి. సెన్సెక్స్ దాదాపు 620 పాయింట్లు మేర కోలుకుంది. మళ్లీ ఆఖర్లో స్వల్ప నష్టాల్లోకి జారుకున్నాయి. ఆసియా మార్కెట్లు దాదాపు నష్టాల్లోనే ముగిశాయి.

సూచీలు ఎలా కదిలాయి?

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 74,309.16 (క్రితం ముగింపు 74,902.59) వద్ద భారీ నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,160.16 వద్ద కనిష్ఠాన్ని తాకింది. కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో మధ్యాహ్నం తర్వాత సూచీ నష్టాలను భర్తీ చేసింది. చివరికి 120.83 పాయింట్ల నష్టంతో 74,781.76 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 79.70 పాయింట్ల నష్టంతో 23,398 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.57గా ఉంది.




### ప్రముఖ సూచీలు

**సెన్సెక్స్**
74,781.76
▼ 120.83 (-0.16%)

**నిఫ్టీ**
23,398.00
▼ 79.70 (-0.34%)

**డాలర్ తో రూపాయి మారకం విలువ**
95.57

### రోజు ముఖ్యాంశాలు

- అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సూచీలు నష్టాల్లో ప్రారంభం.
- కనిష్టాల వద్ద కొనుగోళ్లతో మధ్యాహ్నం తర్వాత కోలిక.
- ఐటీ, ఎఫ్ఎంసీజీ, బ్యాంక్ స్టాక్స్ రికవరీకి దోహదం.
- ఆసియా మార్కెట్లు దాదాపు నష్టాల్లో ముగింపు.

### లాభపడిన స్టాక్స్

- హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్
- టెక్ మహీంద్రా
- హెచ్‌సీఎల్ టెక్నాలజీస్
- ఎటర్నల్
- ఇన్ఫోసిస్

### నష్టపోయిన స్టాక్స్

- టాటా స్టీల్
- రిలయన్స్
- సన్‌ఫార్మా
- బజాజ్ ఫైనాన్స్
- ఎన్టీపీసీ

### అంతర్జాతీయ మార్కెట్లు

బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర **$103** వద్ద ట్రేడ్‌మతోంది.

బంగారం ఔన్స్ ధర **$4,347** వద్ద కొనసాగుతోంది.

### మార్కెట్‌పై విశ్లేషకుల అభిప్రాయం

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లపై అనిశ్చితి, చైనా ఆర్థిక వృద్ధి మందగమనం వంటి అంశాలు నేడు మార్కెట్‌పై ఒత్తిడి తెచ్చాయి. అయితే కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో సూచీలు కోలుకున్నాయి. సాంకేతిక, బ్యాంకింగ్, వినియోగ విభాగాల్లో కొనుగోళ్లు మార్కెట్‌కు కొంత ఊరట ఇచ్చాయి. అయినప్పటికీ గ్లోబల్ సంకేతాల్లో నెగటివిటీ ఉండటంతో చివర్లో మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి.

> "గ్లోబల్ అనిశ్చితి కొనసాగితే మార్కెట్‌లో అస్థిరత కొనసాగవచ్చు."

# ఇ-కామర్స్ కొనుగోళ్లకు భరోసా

ధరలు తారుమారు చేయడం.. మోసాలు.. నకిలీ రాయితీలకు కళ్లెం

నిబంధనలు కఠినతరం చేసిన కేంద్రం

2027 జనవరి 1 నుంచి అమల్లోకి

ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల్లో కొనుగోళ్లకు మరింత భరోసా ఇచ్చేందుకు, వినియోగదారులను తప్పుదోవ పట్టించే మోసపూరిత పద్ధతులకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ రంగంలోకి దిగింది. కన్జ్యూమర్ ప్రొటెక్షన్ (ఇ-కామర్స్) నిబంధనలు, 2020ను సవరిస్తూ.. కన్జ్యూమర్ ప్రొటెక్షన్ (ఇ-కామర్స్) సవరణ నిబంధనలు-2026ను గురువారం నోటిఫై చేసింది. ఈ నిబంధనలు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయి. వీటి ప్రకారం ఇకపై ఏదైనా వస్తువుపై రాయితీ ఇస్తున్నామని ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లో ప్రకటించినప్పుడు.. తగ్గించిన ధరతో పాటు, అంతకు ముందు ఉన్న అసలు ధరను కూడా స్పష్టంగా చూపించాలి. రాయితీ ప్రకటించడానికి ముందు గత 30 రోజుల్లో ఆ వస్తువు అమ్ముడైన అత్యల్ప ధరనే 'ప్రయర్ ప్రైస్'గా పరిగణించాలి. కృత్రిమంగా గరిష్ఠ విక్రయ ధర (ఎంఆర్‌పీ) పెంచి.. ఆయా సందర్భాల్లో భారీ రాయితీ ఇస్తున్నట్లు భ్రమ కల్పించే మోసాలకు ఇది అడ్డుకట్ట వేయనుంది.



వినియోగదారులు వెతికే క్వెరీలకు సంబంధం లేకుండా, సెర్చ్ ఫలితాలను తారుమారు చేసి తప్పుదోవ పట్టించడాన్ని నిషేధించారు. ప్రకటనల ద్వారా చూపించే స్పాన్సర్డ్ లిస్టింగ్స్ ఏవో వినియోగదారుడికి స్పష్టంగా కనిపించేలా ప్రత్యేక లేబుల్స్ వేయాలి.

ప్రతి ఇ-కామర్స్ సంస్థ తప్పనిసరిగా 'నేషనల్ కన్జ్యూమర్ హెల్ప్‌లైన్' (ఎన్‌సీహెచ్) వ్యవస్థతో అనుసంధానం కావాలి. 2025లో ఎన్‌సీహెచ్‌కు వచ్చిన మొత్తం 17.71 లక్షల ఫిర్యాదుల్లో, దాదాపు 29% (5.11 లక్షలు) ఇ-కామర్స్ రంగానికి సంబంధించినవే ఉన్నాయి. వినియోగదారుడు ఫిర్యాదు చేసినప్పుడు, గ్రీవెన్స్ అధికారి వద్ద నమోదైన రికార్డు కాపీని తప్పనిసరిగా ఫిర్యాదుదారునికి అందించాలి.

కొనుగోలుదారులకు తెలియకుండానే బుట్టలో పడేసే డార్క్ ప్యాటర్న్స్ (హిడెన్ ఛార్జీలు, బలవంతపు సబ్‌స్క్రిప్షన్‌లు వంటివి) అంశాల్లో నియంత్రణ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి. ప్రతి ఇ-కామర్స్ సంస్థ ఏటా స్వీయ ఆడిట్ నిర్వహించి, తాము నిబంధనలు పాటిస్తున్నట్లు సర్టిఫికెట్‌ను వెబ్‌సైట్‌లో ప్రదర్శించాలి.

ఉత్పత్తి వివరాలను వెల్లడించాల్సిందే: ఆయా వస్తువులకు సంబంధించి ఎక్స్‌పైరీ లేదా బెస్ట్ బిఫోర్ తేదీలు, రిటర్న్‌లు, రిఫండ్‌లు, వారంటీ, డెలివరీ ఛార్జీల వివరాలను కొనుగోలుకు ముందే స్పష్టంగా వెల్లడించాలి. దిగుమతి చేసుకున్న వస్తువులపై కంట్రీ ఆఫ్ ఆరిజన్ (ఏ దేశంలో తయారైంది), దిగుమతిదారు వివరాలు ఉండాలి. వినియోగదారుడి అనుమతి లేకుండా వ్యక్తిగత డేటాను ఇతర అవసరాలకు వాడకూడదు. అదే విధంగా ప్లాట్‌ఫామ్‌తో సంబంధం లేని సేవల కోసం అదనపు బండిల్డ్ ఫీజులు వసూలు చేయకూడదు.



# ఐఫోన్ పాత మోడళ్ల ధరలు పెరిగాయ్

సాధారణంగా కొత్త సిరీస్ ఫోన్లను విడుదల చేసినప్పుడు, పాత ఫోన్ల ధరలను యాపిల్ తగ్గిస్తూ వస్తోంది. ఈసారి మాత్రం ఐఫోన్ 18 ప్రో సిరీస్‌ను విడుదల చేశాక.. మనదేశంలో ఐఫోన్ 17, ఐఫోన్ 17ఇ, ఐఫోన్ ఎయిర్, ఐఫోన్ 16 ధరలను పెంచింది.

ఐఫోన్ 17 ధర రూ.17,000 పెంపు

ఐఫోన్ 17 మోడల్ 256 జీబీ ధర గతంలో రూ.82,900 కాగా, ఇప్పుడు రూ.99,900కు పెరిగింది. అంటే రూ.17,000 పెరిగింది. 512 జీబీ ధర రూ.1,02,900 నుంచి రూ.1,24,900కు పెరిగింది. అంటే రూ.22,000 భారమవుతోంది. ఐఫోన్ 17 ప్రో, 17 ప్రో మ్యాక్స్ మోడళ్ల తయారీని యాపిల్ నిలిపివేసింది.

ఐఫోన్ ఎయిర్‌కు అత్యధిక ధర పెంపు

256 జీబీ ధర గతంలో రూ.1,19,900 కాగా ఇప్పుడు రూ.1,49,900కు, 512 జీబీ ధర రూ.1,39,900 నుంచి రూ.1,74,900కు పెరిగింది. 1 టీబీ ధర రూ.1,59,900 నుంచి రూ.65,000 పెరిగి, రూ.2,24,900కు చేరింది.

ఐఫోన్ 17ఇ: 256 జీబీ ఫోన్ రూ.64,900 నుంచి రూ.79,900కు పెరిగింది. 512 జీబీ మోడల్ ధర రూ.84,900 నుంచి రూ.1,04,900కు పెరిగింది.

ఐఫోన్ 16: 128 జీబీ ధర రూ.69,900 నుంచి రూ.89,900కు చేరింది.

ధరల పెరుగుదలకు కారణాలివీ

మెమొరీ చిప్స్‌తో పాటు మరికొన్ని కీలక విడిభాగాల ధరలు పెరగడమే ప్రస్తుత మోడళ్ల ధరల పెంపునకు ప్రధాన కారణమని భావిస్తున్నారు. శామ్‌సంగ్, వివో వంటి ఆండ్రాయిడ్ కంపెనీలు కూడా తమ స్మార్ట్‌ఫోన్ల ధరలను పెంచిన సంగతి విదితమే. కృత్రిమమేధ (ఏఐ) మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్ల కోసం చిప్‌సెట్లకు, మెమొరీకార్డులకు గిరాకీ తీవ్రమవ్వడంతో, ధరలు పెరుగుతున్నాయి. ఫలితంగా ఎలక్ట్రానిక్స్ కంపెనీలు ఉత్పత్తుల ధరలు పెంచుతున్నాయి.

ప్రీ బుకింగ్‌లు-డెలివరీ తేదీలు

ఐఫోన్ 18 ప్రో మోడల్‌కు ప్రీ బుకింగ్ ఈనెల 12వ తేదీ సాయంత్రం 5.30 గంటల నుంచి చేసుకోవచ్చు. 18వ తేదీ నుంచి డెలివరీ చేస్తామని యాపిల్ తెలిపింది.

ఐఫోన్ డ్యుయో ప్రీ బుకింగ్ అక్టోబరు 16వ తేదీ సాయంత్రం 5.30 గంటల నుంచి; డెలివరీ అదే నెల 23 నుంచి ఉంటుంది.

### అమెరికాతో పోలిస్తే కొత్త ఫోన్లు మన దగ్గరే భారం

ఐఫోన్ల ధరలు అమెరికా కంటే మనదగ్గర అధికంగా ఉన్నాయి. దిగుమతి సుంకం 20-25% పడుతుండగా, రిటెయిల్ ధరలపై 18% జీఎస్టీ పడుతుండటం ఇందుకు కారణం. డాలర్ మారకపు విలువ ప్రకారం చూసినప్పుడు.. ఆయా మోడళ్ల ధరల్లో ఎంత తేడా ఉందంటే..

| మోడల్ (256జీబీ) | అక్కడి ధర (రూపాయల్లో ఇంత ఉండాలి) | ప్రకటించిన ధర | వ్యత్యాసం |
|---|---|---|---|
| ఐఫోన్ 18 ప్రో | 1199 డాలర్లు (రూ.1,14,000) | రూ.1,64,900 | రూ.50,900 |
| ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ | 1299 డాలర్లు (రూ.1,24,000) | రూ.1,79,900 | రూ.55,900 |
| ఐఫోన్ డ్యుయో | 1999 డాలర్లు (రూ.1,90,000) | రూ.2,99,900 | రూ.1,09,900 |

# భారత్-ఫ్రాన్స్ 'అంతరిక్షం'లో చెట్టాపట్టాల్

పారిస్: అంతరిక్ష రంగంలో భారత్, ఫ్రాన్స్ దేశాలు సహకారాన్ని మరో మెట్టుకు తీసుకెళ్లాయి. ఇరు దేశాల ప్రైవేటు కంపెనీల మధ్య మూడు ఒప్పందాలు జరిగాయి. ఉపగ్రహ ప్రయోగాలు, అంతరిక్ష నిఘా, సూక్ష్మ ఉపగ్రహ సాంకేతికత వంటి అంశాల్లో ఇవి చోటుచేసుకున్నాయి. ఇందుకు పారిస్‌లో జరిగిన 'ఇంటర్నేషనల్ స్పేస్ సమిట్‌'జీ వేదిక అయ్యింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), ఫ్రాన్స్‌కు చెందిన అంతరిక్ష ఏజెన్సీ సీఎన్ఈఎస్ మధ్య 5 దశాబ్దాలకు పైగా అంతరిక్ష సహకారం ఉంది. ఇపుడు ఇరు దేశాలకు చెందిన ప్రైవేటు కంపెనీల మధ్యా ఒప్పందాలు జరగడం విశేషం.



ధ్రువ స్పేస్: ఫ్రాన్స్‌కు చెందిన సఫ్రాన్, భారత్‌కు చెందిన అంతరిక్ష కంపెనీ ధ్రువ స్పేస్ మధ్య 5 మిలియన్ యూరోల (సుమారు రూ.55 కోట్ల)కు పైగా విలువైన కాంట్రాక్టులు కుదిరాయి. ఇందులో భారత్‌కు చెందిన ఎస్‌బీఎస్-3 స్పేస్ సర్వేలెన్స్ కాన్‌స్టలేషన్‌కు కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇనర్షియల్ నేవిగేషన్ యూనిట్లు, ఆప్టికల్ పేలోట్లు, గ్రౌండ్‌స్టేషన్లను సరఫరా చేయాల్సి ఉంటుంది. 2027-30 సంవత్సరాల్లో 52 ఉపగ్రహాలను ప్రయోగించాల్సి ఉంటుంది. సఫ్రాన్ గతంలో భారత్‌కు చెందిన చంద్రయాన్-3లో పాలుపంచుకుంది.

టేక్‌మీటుస్పేస్: ఆర్బిటల్ డేటా సెంటర్లకు భారత్‌లో తొలి డిజైనర్ అయిన టేక్‌మీటుస్పేస్, ఫ్రెంచికి చెందిన లాంచ్ సేవల సంస్థ రైడ్‌తో ఒప్పందంపై సంతకాలు చేసింది. టేక్‌మీటుస్పేస్‌కు చెందిన రెండు శాటిలైట్లకు రైడ్ నుంచి లాంచింగ్ సేవలు అందుతాయి.

యాక్సిస్‌కేడ్స్: భారత్‌కు చెందిన యాక్సిస్‌కేడ్స్, ఫ్రాన్స్‌కు చెందిన స్పేస్ కంపెనీ యు-స్పేస్ మధ్య వాణిజ్య సహకార ఒప్పందం జరిగింది. భారత సూక్ష్మఉపగ్రహాల మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి, పెరుగుతున్న వాణిజ్య, సంస్థాగత గిరాకీకి పరిష్కారాలను అందించడానికి ఈ ఒప్పందం జరిగింది.

ఫిబ్రవరిలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ భారత పర్యటన సందర్భంగా పౌర ఉపగ్రహాల అభివృద్ధి, హ్యూమన్ స్పేస్‌ఫ్లైట్ ప్రోగ్రామ్స్ మధ్య సహకారానికి ఇరు దేశాలు అంగీకరించిన సంగతి తెలిసిందే.


# అందుకే చాలా వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టా: సమంత



నటి, నిర్మాతగానే కాకుండా చాలా వ్యాపారాల్లోనూ పెట్టుబడులు పెట్టి వ్యాపారవేత్తగానూ ముందుకు సాగుతున్నారు సమంత ప్రస్తుతం తల్లి కాబోతోన్న అనుభూతిని ఆస్వాదిస్తోన్న ఆమె.. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒకానొక సమయంలో పూర్తిగా నటనకు స్వస్తి చెప్పాలని భావించినట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత జీవితంలో వచ్చిన మార్పుల కారణంగా తనకు ఆ నిర్ణయం తీసుకోవాలనిపించినట్లు చెప్పారు. "అనారోగ్యం కారణంగా సంవత్సరం విరామం తీసుకున్నప్పుడు ఇతర రంగాలపై దృష్టి పెట్టాలని భావించాను. ఇకపై ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని వీలైతే యాక్టింగ్ కాకుండా మరేదైనా వృత్తిని చూసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు. దాంతో నేను కాస్త భయపడి, వారి సలహాను సీరియస్‌గా తీసుకున్నాను. నాకు నమ్మకం ఉన్న వ్యాపారాలు చాలా వాటిల్లో పెట్టుబడులు పెట్టాను. వ్యాపారవేత్తగా మారాక జీవితాన్ని చాలా ఆస్వాదిస్తున్నాను. ఆరోగ్యం బాగాలేనప్పుడు 'సిటాడెల్' షూటింగ్‌లో పాల్గొనడం చాలా ఇబ్బందికరమైన అనుభవం. నా వల్ల సెట్‌లో ఉన్న మిగతా వారి సమయం వృథా కాకూడదని అనుకున్నాను. చేయలేనని చాలా ఈమెయిల్స్ పెట్టా. కానీ, వాళ్లు నేనే నటించాలని కోరడంతో అది పూర్తి చేశా. 'మా ఇంటి బంగారం' చిత్రానికి కూడా మొదట నిర్మాతగానే తెరవెనుక పనిచేయాలని అనుకున్నా. రాజ్ ప్రోత్సాహం, బలవంతం వల్ల నటించాను" అని సమంత చెప్పారు.

రివ్యూ: ఎపిక్: ఫస్ట్ సెమిస్టర్.. ఆనంద్, వైష్ణవిల రొమాంటిక్ డ్రామా మెప్పించిందా?

ఇక తనపై వచ్చిన ట్రోల్స్ గురించి సమంత మాట్లాడారు. కాలం తనకు ఎన్నో నేర్పిందని తెలిపారు. "గతంతో పోలిస్తే ఇప్పుడు అనవసరమైన మాటలను పట్టించుకోవడం మానేశాను. నేను ఆనందంగా ఉండడానికి కారణాలను డైరీలో రాసుకునేదాన్ని. అలాగే నేను చేయాలనుకున్న పనులను కూడా నోట్ చేసుకునేదాన్ని (ఘుఝిఖ్ష్ఘుఉావతీంశీఖుశ్రీ ాఔటవ). మన జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకొని ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నప్పుడు ఇతరుల అభిప్రాయాలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లాలి. నా గురించి నెగెటివ్‌గా మాట్లాడాలి అని ఇతరులు ఒక నిర్ణయానికి వచ్చేసినప్పుడు వాళ్ల అభిప్రాయాన్ని నేను ఏం చేసినా మార్చలేను. అలాంటప్పుడు వారిని ఒప్పించడానికి నా సమయాన్ని వృథా చేసుకోవడం ఎందుకు? దానికి మించిన ముఖ్యమైన పనులు చాలా ఉన్నాయి. మానసికంగా బలహీనంగా ఉన్న రోజుల్లో ట్రోలింగ్స్ బాధ కలిగించేవి. కానీ, ఇప్పుడు వాటి గురించి ఆలోచనలు చాలా వరకు తగ్గిపోయాయి" అని సమంత వివరించారు.




# ఏడు భాగాలుగా 'శ్రీమద్భాగవతం'..

వెండితెరపై మరో ఆధ్యాత్మిక చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. 'శ్రీమద్భాగవతం' పేరుతో ఓ ప్రతిష్టాత్మక చిత్రం రూపొందనుంది. 'రామాయణ్', 'శ్రీ కృష్ణ' వంటి సీరియళ్లతో భారతీయ టెలివిజన్ చరిత్రలో ప్రత్యేక స్థానం సృష్టించుకున్న సాగర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. మొత్తం ఏడు భాగాలుగా ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించనున్నట్లు మేకర్స్ తెలిపారు. మొదటి భాగం 'శ్రీమద్భాగవతం : పార్ట్ వన్– విష్ణురథ' అనే పేరుతో రానున్నట్లు ప్రకటించారు.'రామాయణ్' సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న రామానంద్ సాగర్ మనవళ్లు ఆకాశ్ సాగర్ చోప్రా, అమృత్ సాగర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ ప్రాజెక్ట్‌ను పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఫిల్మ్ సిటీలో వేసిన భారీ సెట్‌లో సినిమాలోని కీలక సన్నివేశాలు రూపొందనున్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో అంతర్జాతీయ సాంకేతిక నిపుణుల భాగస్వామ్యం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. 2027లో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది.

## ఇరుముడి నాకు గౌరవాన్ని తెచ్చిపెట్టింది: రవితేజ




"నటుడిగా నాకెంతో సంతృప్తిని.. గౌరవాన్ని అందించిన సినిమా 'ఇరుముడి" అన్నారు కథానాయకుడు రవితేజ. ఈ చిత్ర విజయానికి.. తనకింత పేరు, గౌరవం దక్కడానికి పూర్తి క్రెడిట్ దర్శకుడు శివ నిర్వాణకే చెందుతుందని తెలిపారు. ఆయన.. ప్రియా భవానీ శంకర్ జంటగా నటించిన ఈ సినిమాని శివ నిర్వాణ తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. బేబీ నక్షత్ర, సాయి కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో గురువారం రాత్రి హైదరాబాద్‌లో విజయోత్సవ వేడుకను నిర్వహించారు. దర్శకులు అనిల్ రావిపూడి, గోపీచంద్ మలినేని, బుచ్చిబాబు సానా తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్ర బృందంతో పాటు డిస్ట్రిబ్యూటర్లకు షీల్డ్స్ ప్రదానం చేశారు.

అనంతరం రవితేజ మాట్లాడుతూ.. "ఈ విజయం చాలా ఆనందాన్నిచ్చింది. ఈ చిత్ర విషయంలో డిస్ట్రిబ్యూటర్లు ఎలా మాట్లాడుతున్నారు.. ఎంత సంతోషంగా ఉన్నారన్నది వింటుంటే చాలా సంతృప్తిగా అనిపించింది. యావరేజ్ సినిమాలుంటాయి.. హిట్లుంటాయి.. ఫ్లాప్‌లు ఉంటాయి.. కానీ, నాకీ సినిమా విపరీతమైన గౌరవాన్ని తెచ్చిపెట్టింది. అది నాకు మరింత ఆనందాన్నిచ్చింది. ఈ చిత్రానికి ఆత్మ జీవీ ప్రకాశ్ సంగీతం. నేను దర్శకుడు శివని పని రాక్షస అని పిలుస్తా. ఎందుకంటే నేనీ చిత్రానికి చేసినన్ని నైట్ షూట్‌లు అంతకు ముందెప్పుడూ చేయలేదు. ఈ చిత్ర ప్రయాణాన్ని చాలా ఆస్వాదించా" అన్నారు.

"తెలుగు ప్రేక్షకులంతా అన్ని పండగల్ని కలిపి ఒకే పండగగా మార్చారు. అదే 'ఇరుముడి'. దీని కోసం శివ నిర్వాణ ఎంత కష్టపడ్డాడో నాకు తెలుసు. ఇది తనకు జీవితాంతం గుర్తుంచుకునే చిత్రమవుతుంది" అన్నారు దర్శకుడు అనిల్ రావిపూడి. దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ.. "నేను దేని కోసమైతే ఈ సినిమా చేశానో ఆ లక్ష్యం పూర్తయింది. ఎందుకంటే ఇప్పుడిది నా చిత్రం కాదు.. రెండు తెలుగు రాష్ట్రాలది. ప్రేక్షకులు దీన్ని అంతలా తమ సొంతం చేసేసుకున్నారు" అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ ఎర్నేని, రవిశంకర్, కోన వెంకట్, టీజీ విశ్వప్రసాద్, బీవీఎస్ రవి, సాహు గారపాటి, సాయి కుమార్, హేషమ్ అబ్దుల్ వహాబ్, జీవీ ప్రకాశ్ కుమార్, అనంత శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వృషకర్మ.. విడుదల ఆరోజే



'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి వస్తున్న చిత్రం 'వృషకర్మ'. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు తెరకెక్కిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. స్పర్శ్ శ్రీవాస్తవ కీలక పాత్ర పోషిస్తున్నారు. ముగింపు దశలో ఉన్న ఈ చిత్రాన్ని డిసెంబరు 4న విడుదల చేయనున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. అందులో చైతన్య చేతిలో ఓ ఆయుధం లాంటి వస్తువుని పట్టుకుని సీరియస్ లుక్‌లో ఆసక్తికరంగా కనిపించారు. "ఇంతవరకు ఎవరూ స్పృశించని నేపథ్యంలో మైథాలజీ, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల మేళవింపుగా ఈ సినిమాని రూపొందిస్తున్నాం. ఇది కచ్చితంగా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని అందించేలా ఉంటుంది. ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించి నాగచైతన్య పాత్ర చిత్రీకరణ పూర్తయింది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి అజనీష్ లోక్‌నాథ్ సంగీతమందిస్తుండగా.. రాగుల్ డి. హెరియన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.



## ఆ నిబంధనలు మహిళలకే ఎందుకు? వివాహ సంప్రదాయాలపై నమిత వ్యాఖ్యలు

తమిళ, తెలుగు చిత్రాలతో ప్రేక్షకులకు సుపరిచితమైన నటి నమిత . ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ భామ.. పురుషులకు లేని కొన్ని నిబంధనలు మహిళలకే ఎందుకంటూ ప్రశ్నించారు. వివాహ సంప్రదాయాలు, మహిళలపై సమాజం మోపుతున్న బాధ్యతలపై ఆమె పలు వ్యాఖ్యలు చేశారు. "తాళి మహిళలే ఎందుకు ధరించాలి? ఆడవాళ్లే బొట్టు పెట్టుకోవాలని, సంప్రదాయాలు పాటించాలని ఎందుకు ఆశిస్తారు? పురుషులకు లేని ఈ నిబంధనలన్నీ మహిళలకే ఎందుకు?" అని నమిత ప్రశ్నలు కురిపించారు. భర్త దీర్ఘాయుష్ష కోసం మహిళలు చేసే వరలక్ష్మీ వ్రతం లాంటి ఆచారాలపైనా ఆమె స్పందించారు. 'నా భర్త సురక్షితంగా ఉండాలని నేను ఉపవాసం ఉంటాను. కానీ, భార్య క్షేమం కోసం భర్త కనీసం ఏడాదిలో ఒక్క రోజైనా కేటాయించాలనే నియమం ఉందా? అలాంటిదేమీ లేదు. సమాజం అలాంటివి ఎందుకు సృష్టించలేదు? అన్ని నిబంధనలూ మహిళలకే ఎందుకు?' అని ఆమె ప్రశ్నించారు



## ప్రోటీన్ పౌడర్‌లో పురుగులు.. తుకారాం ముండేను ట్యాగ్ చేసిన నటి

తాను కొన్న ప్రోటీన్ పౌడర్ డబ్బాలో పురుగులు ఉన్నాయంటూ బాలీవుడ్ నటి బిపాసా బసు పెట్టిన పోస్ట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ తుకారాం ముండేను ఆమె సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేశారు. "మేం కొనే వస్తువులు, పదార్థాలు అన్ని కల్తీగానే ఉంటున్నాయి. ఇలా కల్తీ లేకుండా మీరు మాత్రమే చేయగలరు. మీరే మా చివరి ఆశ" అని బిపాసా తన రీల్‌లో చెప్పారు.రివ్యూ: ఎపిక్: ఫస్ట్ సెమిస్టర్.. ఆనంద్, వైష్ణవిల రొమాంటిక్ డ్రామా మెప్పించిందా?

కొత్త డబ్బా ఓపెన్ చేయగానే పౌడర్ నిండా చిన్న చిన్న పురుగులే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందులోని నాణ్యతా లోపాన్ని కూడా ఆమె వివరించారు. మహారాష్ట్రలో ఆహార భద్రతపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తోన్న తుకారాం ముండే (ఒబస్ఖుతీఖుఎ వీబఅస్త్రవ) దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఈ ఘటనతో వినియోగదారుల భద్రతపై మరోసారి చర్చ మొదలైంది. మరోవైపు ఆహార భద్రత విషయంలో తుకారం దూకుడు కొనసాగుతోంది. నిబంధనలు ఉల్లంఘిస్తే సామాన్యులైనా.. సెలబ్రిటీలైనా ఒక్కటే అన్నట్టుగా చర్యలకు దిగుతున్నారు. ఇటీవల బాలీవుడ్ స్టార్ నటులు షారుక్ ఖాన్, అజయ్ దేవ్‌గణ్, టైగర్ ష్రాఫ్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం





## 'జనవరి 12 విడుదల'.. 'సంక్రాంతికి బ్లాక్ బస్టర్': జీవీ ప్రకాశ్

వెంకటేశ్ , కల్యాణ్‌రామ్ కీలక పాత్రల్లో, అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిత్రం 'జనవరి 12 విడుదల'. కీర్తి సురేశ్, కృతి శెట్టి కథానాయికలు. అయితే, విడుదలకు ముందే సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ 90 నిమిషాల పాటు ఈ సినిమాని చూసినట్లు వెల్లడించారు. మూవీలోని ఓ సన్నివేశానికి సంబంధించిన ఫొటోను 'ఎక్స్' వేదికగా ఆయన పంచుకున్నారు. 'ఇప్పుడే 90 నిమిషాల పాటు సినిమాను చూశాను. సంక్రాంతికి బ్లాక్‌బస్టర్ రాబోతోంది' అని దర్శకుడు అనిల్ రావిపూడిని ట్యాగ్ చేస్తూ జీవీ ప్రకాశ్ పోస్ట్ చేశారు.ఆ నిబంధనలు మహిళలకే ఎందుకు? వివాహ సంప్రదాయాలపై నమిత వ్యాఖ్యలు

ఈ చిత్రంలో వెంకటేశ్ ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ 'లెఫ్టినెంట్ కర్నల్ వెంకట్ రెడ్డి'గా నటిస్తున్నారు. 'ఎఫ్ 2', 'ఎఫ్ 3', 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వర ప్రసాద్ గారు' వంటి హిట్ చిత్రాల తర్వాత వెంకీ, అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న చిత్రమిది. ప్రముఖ దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు నివాళులర్పిస్తూ 'అప్పుల అప్పారావు' సినిమాలోని కామెడీ సీక్వెన్స్ రిఫరెన్స్‌తో ఇటీవల ఈ చిత్ర టైటిల్‌ను ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ మైసూరులో శరవేగంగా జరుగుతోంది. 2027 సంక్రాంతి కానుకగా ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. జీవీ ప్రకాశ్ సంగీతం అందిస్తున్నారు.

# సిరల ఉబ్బా?



కాళ్లలో సిరల ఉబ్బు (వెరికోజ్ వీన్స్) చూడటానికి ఎబ్బెట్టుగా అనిపించటమే కాదు. సమస్య తీవ్రమైతే నొప్పి, వాపు, చర్మం రంగు మారటం, పుండ్లు పడటం వంటివి తలెత్తుతాయి. వెరికోజ్ వీన్స్‌కు ప్రధాన కారణం కాలి సిరల్లోని కవాటాల సామర్థ్యం తగ్గటం. దీంతో రక్తం పైకి చేరుకోకుండా కిందికి జారిపోతూ.. అక్కడే నిల్వ ఉండిపోతుంది. దీంతో రక్తనాళాలు ఉబ్బిపోయి.. మెలికలు తిరిగినట్టుగా కనిపిస్తుంటాయి. కొన్ని జాగ్రత్తలతో ఇది ఇబ్బందికరంగా పరిణమించకుండా చూసుకోవచ్చు.

వ్యాయామంతో కాళ్లలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. ఇది సిరల్లో నిల్వ ఉన్న రక్తం పైకి చేరుకోవటానికి దోహదం చేస్తుంది. కాబట్టి పిక్క కండరాలకు పని కల్పించే తేలికైన వ్యాయామాలు– ఈత, నడక, సైకిల్ తొక్కటం, యోగా వంటివి చేయటం మంచిది.

ప్రత్యేకంగా తయారుచేసిన బిగుతైన సాక్స్ ధరించటమూ బాగా ఉపయోగపడుతుంది. ఇవి కాళ్లను గట్టిగా పట్టుకొని ఉండటం వల్ల కండరాల మీద ఒత్తిడి పడుతుంది. ఇలా ఇవి రక్తం పైకి చేరుకోవటానికి తోడ్పడతాయి.

పడుకున్నప్పుడు కాళ్ల కింద ఎత్తు పెట్టుకోవటం మేలు. గుండెకు సమానంగా లేదా ఎత్తుగా కాళ్లు ఉంటే సిరల్లో ఒత్తిడి తగ్గుతుంది. గురుత్వాకర్షణ ప్రభావంతో రక్తం తేలికగా గుండెకు చేరుకుంటుంది.


ఎక్కువసేపు కూర్చొని పనులు చేసేవారు మధ్య మధ్యలో కాసేపు లేచి అటూఇటూ అడుగులు వేయటం మంచిది. అలాగే ఎప్పుడూ ఒకేలా కాకుండా కూర్చునే స్థితిని మార్చుకోవాలి. కాలు మీద కాలు వేసి కూర్చోవద్దు.

మరీ బిగుతైన దుస్తులు ధరిస్తే నడుం కింది భాగానికి రక్త సరఫరా తగ్గుతుంది. కాబట్టి వదులైన దుస్తులు ధరించాలి. అలాగే ఎత్తు మడమల చెప్పులకు బదులు మామూలు చెప్పులు ధరిస్తే మంచిది.

ఉప్పు తగ్గించటం మంచిది. అలాగే పొటాషియంతో కూడిన బాదం, పిస్తా వంటి గింజపప్పులు తినటం మేలు.

# గుండెకు ప్లాస్టిక్ బెడద

సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు పర్యావరణ సమస్య మాత్రమే కాదు. ప్రజారోగ్య సమస్య కూడా. ఇవి మన శరీరంలోకీ ప్రవేశిస్తున్నాయి. మాయ, మెదడులోకీ విస్తరించినట్టు పరిశోధకులు గుర్తించారు. ఇటలీ పరిశోధకులు తాజాగా గుండె రక్తనాళాల్లోనూ వీటి ఉనికిని గుర్తించారు. తీవ్ర గుండెపోటు బారినపడ్డవారి రక్తంలో సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు పెద్దమొత్తంలో ఉంటున్నట్టు యూరోపియన్ హార్ట్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనంలో వెల్లడించారు. రక్తనాళాలు మామూలుగా ఉన్నవారిలో 32% మందిలో, గుండె రక్తనాళాల్లో పూడికలు గలవారిలో 40% మందిలో సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు



కనిపించగా.. తీవ్ర గుండెపోటు బాధితుల్లో ఏకంగా 84% మందిలో ఇవి ఉంటున్నట్టు తేలింది. వీరిలో ప్లాస్టిక్ రేణువులు వైవిధ్యంగానూ ఉంటున్నాయి.

ముఖ్యంగా ప్యాకేజీలు, వినియోగ వస్తువుల్లో వాడే పాలీఇథలీన్ అనే ప్లాస్టిక్ ఎక్కువగా ఉంటున్నట్టు బయటపడింది. అంతేకాదు.. పొగ తాగటం, వాయు కాలుష్యంతోనూ ప్లాస్టిక్ రేణువుల మోతాదులు ముడిపడి ఉండటం గమనార్హం. సిగరెట్లు తాగేవారి రక్తంలో ఇవి ఆరు రెట్లు ఎక్కువగా ఉంటున్నట్టు తేలింది. సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు ఊపిరితిత్తుల నుంచి రక్తంలోకి తేలికగా ప్రవేశించటానికి పొగ తాగటం దోహదం చేస్తుండొచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. వాయు కాలుష్యం కూడా సరిగ్గా ఇలాగే ప్రభావం చూపుతుండొచ్చని అనుకుంటున్నారు. సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు గుండెపోటుకు దారితీస్తున్నట్టు ఈ అధ్యయనంలో రుజువు కాలేదు గానీ ఈ రెండింటికీ బలమైన సంబంధమే ఉంటోందని పరిశోధకులు చెబుతున్నారు. పర్యావరణ కాలుష్యం గుండె ఆరోగ్యం మీద విపరీత ప్రభావం చూపుతుండొచ్చనే రుజువులను ఇది మరింత బలపరుస్తోందని వివరిస్తున్నారు.

# ఫ్రిజ్ రహిత టీకా!



టీకాలు ఎంత అమూల్యమో చెప్పనక్కర్లేదు. కానీ ఏటా సుమారు సగం టీకాలు వృథాగా మిగిలిపోతుంటాయి. దీనికి ప్రధాన కారణం అతి వేడి లేదా అతి చల్లటి వాతావరణంలో ఉంచటం వల్ల చెడిపోవటమే. ఇకపై ఈ పరిస్థితి మారనుంది. తొలిసారిగా రిఫ్రిజిరేటర్ అవసరం లేని టీకాల ప్రయోగ పరీక్ష బ్రిటన్‌లో విజయవంతమైంది. ఇందులో ద్రవ టెటనస్–డిఫ్తీరియా టీకాను 'ఫ్రిజ్ రహితంగా' పొడి రూపంలోకి మార్చి ఉపయోగించారు. ఏడాది వరకూ గది ఉష్ణోగ్రత వద్ద భద్రంగా ఉండటం దీని ప్రత్యేకత. టీకా ఇవ్వటానికి ముందు నీటితో కలిపి, సూది మందుగా మార్చుకోవచ్చు.

టీకాల తయారీ, నిల్వ, రవాణా దగ్గరి నుంచి వాటిని ఇచ్చేంత వరకూ కచ్చితంగా నిర్ణీత ఉష్ణోగ్రతలో భద్రపరచాల్సి (కోల్డ్ చెయిన్) ఉంటుంది. అయితే విద్యుత్, ఫ్రిజ్ సదుపాయాలు లేని పేద దేశాల్లో, యుద్ధ ప్రాంతాల్లో దీన్ని పాటించటం కష్టం. ఇలాంటి సవాలును అధిగమించటానికే బ్రిటన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ హెల్త్ అండ్ కేర్ రిసెర్చ్ (ఎన్‌ఐహెచ్ఆర్) పరిశోధకులు కొత్త ఫ్రిజ్ రహిత పరిజ్ఞానం మీద దృష్టి సారించారు. కరవు సమయంలో ఎండిపోయి, చినుకు పడగానే చిగురించే మొక్కల స్ఫూర్తితో దీన్ని రూపొందించటం విశేషం. ఇలాంటి మొక్కలు ట్రెహలోజ్ అనే చక్కెరను పెద్దమొత్తంలో ఉత్పత్తి చేసుకుంటాయి. ఈ చక్కెర కరవులో మొక్కల కణాలు స్థిరంగా ఉండేలా చేస్తుంది. పొడి టెటనస్–డిఫ్తీరియా టీకాలోని అంశాలు భద్రంగా ఉండటానికి వాడుకున్నది ట్రెహలోజ్‌నే. ఇది సంప్రదాయ టీకాలతో సమానంగా రోగనిరోధక ప్రతిస్పందనను కలగజేస్తోందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ పరిజ్ఞానంతో కోల్డ్ చెయిన్ మీద ఆధారపడటం, టీకాలు చెడిపోవటం తప్పుతాయని.. ఎక్కువమందికి అందుబాటులోకి వస్తాయని వివరిస్తున్నారు.



## ఊపిరి కూడా పీల్చుకోవడం కష్టమైంది..

## నా పని సిక్స్‌లు కొట్టడమే: షఫాలీ

మహిళల ఆసియా కప్‌లో టీమ్‌ఇండియా ఫైనల్‌కు చేరుకుంది. సెమీస్‌లో బంగ్లాదేశ్‌పై హాఫ్ సెంచరీతో షఫాలీ వర్మ అదరగొట్టింది. మిగతా బ్యాటర్లు కాస్త ఇబ్బంది పడిన పిచ్‌పై షఫాలీ మాత్రం భారీ షాట్లను కొట్టగలిగింది. బంగ్లా ఫీల్డర్లు క్యాచ్‌లను వదిలేయడమూ షఫాలీకి కలిసొచ్చింది. అయితే, పవర్ ప్లేలో తన పని భారీ షాట్లు కొట్టడమేనని ఆమె తెలిపింది.

"ఇక్కడి వాతావరణం చాలా ఉక్కపోతగా అనిపించింది. ఒక్కోసారి ఊపిరి పీల్చుకోవడమూ కష్టంగా మారింది. అందుకే, బంతిని ఎదుర్కొని సమయంలో ఒకేసారి ఎక్కువగా గాలిని పీల్చి వదలడం చేస్తుండేదానిని. క్రీజ్‌లోకి వచ్చాక మాత్రం భారీ షాట్లు కొట్టేందుకే ప్రయత్నించా. పవర్ ప్లేలో వీలైనన్ని ఎక్కువ సిక్స్‌లు కొట్టడమే నా పని. మా జట్టు వ్యూహం కూడా అదే. తొలి ఆరు ఓవర్లలో కాస్త ఎక్కువ పరుగులు చేసేందుకు అవకాశం ఉంటుంది. దానిని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నించా" అని షఫాలీ (ూష్ఠుఖుళీఱ) తెలిపింది.

**ఫీల్డింగ్‌పై మాకెలాంటి ఆందోళన లేదు: దీప్తి శర్మ**

వరుసగా అన్ని మ్యాచుల్లోనూ గెలిచినా.. భారత ఫీల్డింగ్ మాత్రం గొప్పగా లేదు. సెమీస్‌లోనూ బంగ్లా బ్యాటర్లు ఇచ్చిన పలు అవకాశాలను టీమ్‌ఇండియా ఫీల్డర్లు జారవిడిచారు. దీనిపై దీప్తి శర్మ స్పందిస్తూ.. "జట్టుగా మేం ఫీల్డింగ్‌పైనా కసరత్తు చేస్తున్నాం. నెట్ సెషన్‌లోనూ ఎక్కువగా క్యాచ్‌లను ప్రాక్టీస్ చేస్తున్నాం. ఒక్కో రోజు ఎంత కష్టపడినా కలిసిరాదు. తప్పకుండా ఫైనల్‌లో గొప్ప ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. తుది పోరులో గెలిచి టైటిల్‌ను సొంతం చేసుకుంటాం. ఫైనల్‌లో ప్రత్యర్థి ఎవరైనా సరే మాకు పట్టింపు లేదు. ఏ జట్టునూ తేలికగా తీసుకోం. శ్రీలంక లేదా పాక్ ఏ టీమ్ వచ్చినా సమష్టిగా రాణించి కప్‌ను అందుకునేందుకు ప్రయత్నిస్తాం" అని దీప్తి శర్మ (ఐవవజ్‌ఱ ూష్ఠుతీఝ) వెల్లడించింది.

**తెలుగమ్మాయి రికార్డు**

తెలుగు మహిళా క్రికెటర్ శ్రీ చరణి అద్భుత రికార్డు సృష్టించింది. భారత్ తరఫున అత్యంత వేగంగా టీ20ల్లో 50 వికెట్లు తీసిన బౌలర్‌గా ఘనత సాధించింది. కేవలం 29 మ్యాచుల్లోనే ఆమె 50 వికెట్ల మైలురాయిని అందుకొంది. ఈ క్రమంలో పురుషుల, మహిళల భారత క్రికెట్‌లో కుల్‌దీప్ యాదవ్‌ను అధిగమించి శ్రీ చరణి ముందుకు దూసుకొచ్చింది. ఇక ఆసియా కప్ సెమీస్‌లోనూ బంగ్లాపై 4 ఓవర్లు వేసిన శ్రీ చరణి 14 పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టింది.

# ఆటలో సెన్సేషన్.. మాటల్లో ఫన్: వైభవ్ అంటేనే వైరల్..!



ఓ వైపు తన వయసులోని పిల్లలు తోటి స్నేహితులతో గల్లీల్లో ఆడుకుంటుంటే.. ఈ 15 ఏళ్ల కుర్రాడు మాత్రం అంతర్జాతీయ క్రికెట్ బరిలోకి దిగాడు. బ్యాటింగ్‌లోనే కాదు.. బాడీ లాంగ్వేజ్‌లోనూ టెంపర్‌మెంట్ ఉందనే వ్యాఖ్యలు వినిపించాయి. కానీ, దులీప్ ట్రోఫీలో సందర్భోచితంగా వ్యవహరించిన తీరు అభిమానులను ఆకట్టుకుంది. ఇంతకీ ఆ సంచలనం ఎవరో ఇప్పటికే అర్థమై ఉంటుందిగా.. అదేనండీ మన చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ..

భారత 'ఎ' జట్టు తరఫున శ్రీలంక పర్యటనకు వెళ్లినప్పుడు ఏం జరిగిందో అంతా చూశారు. అంతకుముందు అండర్ -19 వరల్డ్ కప్‌లోనూ ఇదే ధోరణి. అబ్బో.. ఈ కుర్రాడి ప్రవర్తన మరీ దుందుడుకుగా ఉందే అనే విమర్శలూ వచ్చాయి. కానీ, తాజాగా దులీప్ ట్రోఫీలో అతడు చూపించిన పరిణతి అద్భుతమనే చెప్పాలి. తనలో కేవలం టెంపర్ మాత్రమే కాదు హాస్య చతురతా ఉందని నిరూపించాడు. పరిస్థితులకు తగ్గట్టుగా మారిపోతానని వైభవ్ చేసి చూపించాడు. అందుకు తిలక్ వర్మ, ఇషాన్ కిషన్‌తో జరిగిన సంభాషణే ప్రత్యక్ష ఉదాహరణలు.

**సారు.. నన్ను ఏడిపించాడండీ**

దులీప్ ట్రోఫీ ఫైనల్లో తిలక్ వర్మ (ఆఱీజుని ఋఱీఝు)ను వైభవ్ సూర్యవంశీ ఉడికించాడు. బ్యాటింగ్ చేస్తోన్న తిలక్‌ను రెచ్చగొట్టేలా ఏవో కామెంట్లు చేస్తూ తాకుతూ వెళ్లాడు. వెంటనే తిలక్ అక్కడే ఉన్న అంపైర్‌తో "చూడండి సర్.. వైభవ్ ఏదో అంటున్నాడు" అని ఫిర్యాదు చేశాడు. ఆ వెంటనే వైభవ్ స్పందిస్తూ 'సార్.. నన్ను తొలి ఇన్నింగ్స్ సమయంలో ఏడిపించాడండీ. నాకూ ఇలాగే జరిగింది' అని అనడంతో అంతా నవ్వేశారు. అంతకుముందు వైభవ్ బ్యాటింగ్ సమయంలోనూ తిలక్ చాలా దగ్గరగా వెళ్లి 'కమాన్' అన్నట్లు ఆటపట్టించాడు.

**సమయస్ఫూర్తిగా స్పందిస్తూ..**

మైదానంలో ఎలాంటి ప్రత్యర్థితో ఏం మాట్లాడాలో బాగా తెలిసిన వైభవ్.. బయట కూడా అంతే సమయస్ఫూర్తితో సమాధానాలు ఇస్తాడు. దులీప్ ట్రోఫీ ముగిసిన తర్వాత ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్‌తో సూర్యవంశీ సరదాగా సంభాషించాడు. వీరిద్దరూ బిహార్ నుంచి వచ్చినవారే. ఇషాన్ గైర్హాజరీలో వైభవ్ జట్టుకు కాసేపు సారథిగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఓ డీఆర్ఎస్ తీసుకుని సక్సెస్ అయ్యాడు. ఆ తర్వాత ప్రతి సక్సెస్ డీఆర్ఎస్ విషయంలోనూ ఇలానే తనకంటే ముందే వైభవ్ చెప్పి క్రెడిట్ కొట్టేసేవాడని.. సోషల్ మీడియాలో అంతా వైభవ్‌నే పొగిడేవారంటూ ఇషాన్ (×ంష్ఖుఱ ఖఱంష్ఖుఱ) వ్యాఖ్యానించాడు. ఆ వెంటనే వైభవ్ స్పందిస్తూ.. "అయితే, మీరు మైదానం వీడిన తర్వాత ఎవరు రివ్యూలు తీసుకున్నారో అది చెప్పండి" అని అడిగేశాడు. 'అవును బాబూ.. నువ్వే భవిష్యత్తు సారథివి సరేనా?' అని ఇషాన్ అనడంతో ఇద్దరూ నవ్వేశారు. ఈస్ట్ జోన్ జట్టు కెప్టెన్ ఇషాన్ అయితే.. అతడికి డిప్యూటీ వైభవ్ సూర్యవంశీనే.

# సచిన్ రికార్డ్‌కు దగ్గరగా జో రూట్.. వివ్ రిచర్డ్స్ ఆసక్తికర కామెంట్స్



ప్రపంచ క్రికెట్‌లో దిగ్గజ ఆటగాడు సచిన్ తెందుల్కర్ (ఖఙఞ్రఱఅ =వఎశీఱఅ) సృష్టించిన రికార్డులు కోకొల్లలు. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా సచిన్ ఇప్పటికీ కొనసాగుతున్నాడు. ఈ రికార్డుకు ఇంగ్లాండ్ కెప్టెన్ జో రూట్ చేరువగా వచ్చాడు. సచిన్ ఖాతాలో 15,921 పరుగులు ఉండగా.. రూట్ ఇప్పటి వరకు 14,208 రన్స్ సాధించాడు. ప్రస్తుతం మంచి ఫామ్‌లోనే ఉన్న అతడు కనీసం రెండేళ్లు ఆడితే చాలు సచిన్‌ను అధిగమించడం పెద్ద కష్టమేం కాదు. ఈ క్రమంలో క్రికెట్ దిగ్గజం వివ్ రిచర్డ్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జెఫ్రీ బాయ్‌కాట్ కంటే రూట్ బెటర్ బ్యాటర్‌గా నిరూపించుకున్నట్లేనని సరదాగా కామెంట్ చేశారు.

"ఇప్పుడు జో రూట్ కెప్టెన్. తప్పకుండా తుది జట్టులో ఉంటాడు. సచిన్ రికార్డును అధిగమించడానికి అనుకూలమైన పరిస్థితుల్లోనే ఉన్నాడు. క్రికెట్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుంది. అంతేకాకుండా ఇంగ్లాండ్ దిగ్గజం జెఫ్రీ బాయ్‌కాట్‌కూ ఓ సందేశం పంపినట్లు అవుతుంది. యార్క్‌షైర్ నుంచి వచ్చిన అత్యుత్తమ బ్యాటర్ ఇక నుంచి రూట్ (జీఱవ =శీశీ) అని బాయ్‌కాట్‌కు చెప్పినట్లు అవుతుంది" అని రిచర్డ్స్ వెల్లడించాడు.

**మా అబ్బాయికి మంచి రికార్డు ఉంది: మ్యాట్ రూట్**

రూట్ తండ్రి మ్యాట్ రూట్ ఈ రికార్డుపై తన అభిప్రాయం వెల్లడించాడు. "గతంలో కెప్టెన్‌గా ఉన్నప్పుడు రూట్ ఒక్క ఏడాదిలోనే 1,700 పరుగులు రాబట్టాడు. కెప్టెన్సీ భారం కాదని నిరూపించాడు. ఫిట్‌గా, ఏకాగ్రతతో ఉండి.. ఆడాలనే కోరిక ఉన్నంతకాలం సచిన్ రికార్డును అందుకోవడం పెద్ద కష్టమేం కాదు" అని మ్యాట్ తెలిపారు.

# అధికార పార్టీలో మండలి కోసం తీవ్ర పోటీ

**రెండు రోజుల్లో అధిష్టానం ఫైనల్**
**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్**

హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 11:
తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, త్వరలో జరగనున్న పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. వచ్చే ఏడాది మార్చి నెలలో జరగనున్న మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి, అలాగే నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల వేడి గాంధీభవన్లో ఇప్పుడే మొదలైంది. అక్టోబర్ నెల నుంచి ఓటరు నమోదు కార్యక్రమాలు ప్రారంభం కానుండటంతో, అధికార పార్టీలో టికెట్ ఆశిస్తున్న నేతల హడావిడి పీక్స్ కు చేరింది. ఈ రెండు పట్టభద్రుల స్థానాల పరిధిలో ఉమ్మడి ఆరు జిల్లాలు ఉన్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి మినహా మిగిలిన నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని మెజారిటీ అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. పట్టభద్రుల తీర్పు ప్రభుత్వ పనితీరుకు రెఫరెండంగా మారే అవకాశం ఉండటంతో, ఫలితం తేడా వస్తే భవిష్యత్ ఎన్నిక లపై ప్రభావం పడుతుందన్న అంచనాతో సీఎం రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను ఛాలెంజ్ గా తీసుకున్నారు. ఈ క్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు కీలక మంత్రులు అభ్యర్థుల ఎంపికపై ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి నాలుగు పేర్లతో కూడిన షార్ట్ లిస్ట్ అధిష్టానానికి పంపేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మహబూబ్ నగర్- రంగారెడ్డి-హైదరాబాద్ స్థానానికి ఆశావహులు పెద్దఎత్తున పోటీ పడుతున్నారు. ఇన్చార్జ్ మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సంప్రదింపులు జరిపి జాబితా రూపొందించారు. పార్టీ సీనియర్ నేత, మీడియా అండ్ కమ్యూనికేషన్స్ విభాగం మాజీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. టీపీసీసీ అధికార ప్రతినిధి హర్ష వర్ధన్ రెడ్డి కి పాధ్యాయ సంఘాల నేపథ్యం ఉంది. ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ పేరు కూడా పరిశీలనలో ఉన్నాయి. టీశాట్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి , బీసీ నేత గౌరి సతీష్, సాట్
మాజీ చైర్మన్ శివసేనారెడ్డితో పాటు కాలుష్య నియంత్రణ మండలి బోర్డు సభ్యుడు రాకూర్ బాలాసింగ్ పేర్లను కూడా పార్టీ నాయకత్వం పరిశీలిస్తోంది. ఇక నల్గొండ- ఖమ్మం-వరంగల్ స్థానంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క ప్రత్యేకంగా భేటీ అయ్యారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆర్టీఐ కమిషనర్ పి.వి. శ్రీనివాస్, నల్గొండ డీసీసీ అధ్యక్షుడు కైలాష్ నేత పేర్లు ప్రముఖంగా ఉన్నాయి. స్టేషన్ ఘన్ పూర్ నుంచి పోటీ చేసిన ఇందిర, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్, పార్టీ నేత లోకేష్ యాదవ్, ఖమ్మం విద్యాసంస్థల
అధినేత మొండెం కిరణ్ క్కుమార్ ఆశావహుల జాబితాలో ఉన్నారు. మరోవైపు పొత్తులో భాగంగా ఈ సీటు తమకు కేటాయించాలని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం కోరుతుండటం గమనార్హం. పట్టభద్రుల స్థానాలతో పాటు నవంబర్, డిసెంబర్ నెలల్లో నాలుగు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ సీట్లు భర్తీకి రానున్నాయి. ప్రస్తుత ఎమ్మెల్సీలు గోరటి వెంకన్న, బస్వరాజు సారయ్య, బొగ్గారపు దయానంద్ల పదవీకాలం నవంబర్ 14న ముగియనుంది. డిసెంబర్ 18న మధుసూదనాచారి పదవీకాలం పూర్తవుతుంది. ఈ నాలుగు నామినేటెడ్ స్థానాలు కూడా అధికార కాంగ్రెస్ ఖాతాలోకే వెళ్లనున్నాయి. కళాకారుల కోటాలో సీఎంతో సన్నిహిత సంబంధాలున్న గోరటి వెంకన్నను మళ్లీ కొనసాగిస్తారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్ ద్వారా నామినేట్ అయి ప్రస్తుతం కాంగ్రెస్లో ఉన్న బస్వరాజు సారయ్య మళ్లీ అవకా శం ఆశిస్తున్నారు. మరోవైపు సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి, కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం పేర్లు గవర్నర్ కోటా రేసులో బలంగా వినిపిస్తున్నాయి. సామాజిక సమీకరణాలు, గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. గ్రౌండ్ రియాలిటీని బేరీజు వేసుకుంటూ, ఆశావహుల అసంతృప్తి పార్టీపై పడకుండా శాసనమండలి పోరులో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా హస్తం పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది.

# రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ కుల సర్వే నిర్వహించింది

**జనగణన ప్రశ్నావళిలో బీసీ కులగణనను చేర్చాలి**
**-మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 11:
ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణలో సమగ్ర కుటుంబ కుల సర్వే నిర్వహించిందని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి తదితర వివరాలను శాస్త్రీయంగా సేకరించాం అని చెప్పారు. తెలంగాణలో నిర్వహించిన సమగ్ర కుల సర్వే దేశానికే రోల్ మోడల్గా నిలిచిందన్నారు. రాష్ట్రంలో బీసీల జనాభాకు సంబంధించిన ప్రామాణికమైన గణాంకాలు ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం వద్ద ఉన్నాయని వివరించారు. ఈ గణాంకాల ఆధారంగా బీసీలకు సామాజిక న్యాయం కల్పించేందుకు, విద్యా- ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. అయితే రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి మించి పెంచాలంటే ఖచ్చితమైన, శాస్త్రీయమైన, ప్రామాణికమైన కుల జనాభా గణాంకాలు అత్యంత అవసరం అని మంత్రి పొన్నం అన్నారు. దేశవ్యాప్తంగా బీసీలకు న్యాయం జరగాలంటే బీసీలు ఎంతమంది ఉన్నారో ఖచ్చితంగా లెక్కించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2027 జనగణనలో కుల గణన చేపడతామని ప్రకటించినప్పుడు దేశవ్యాప్తంగా బీసీ, ఓబీసీ వర్గాల్లో ఆశలు, హర్షం వ్యక్తమయ్యాయని చెప్పారు. కానీ ప్రస్తుతం రూపొందించిన జనగణన ప్రశ్నావళిలో బీసీ/ఓబీసీ జనాభాను స్పష్టంగా లెక్కించే అవకాశం లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మొదట




రూపొందించిన 32 ప్రశ్నల ప్రశ్నావళిలో ఎస్సీ, ఎస్టీల వివరాలకు ప్రాధాన్యత ఇచ్చినా బీసీ/ఓబీసీ వర్గాల వివరాలను పొందుపరచలేదన్నారు. అనంతరం ఆగస్టు 14న రూపొందించిన 40 ప్రశ్నల ప్రశ్నావళిలో కూడా 10వ ప్రశ్న ద్వారా ఎస్సీ /ఎస్టీ వివరాలు అడుగుతున్నప్పటికీ బీసీ/ఓబీసీ వివరాలను అడగలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
ఎస్సీ, ఎస్టీల వివరాలు సేకరిస్తున్నప్పుడు బీసీల వివరాలను కూడా ఎందుకు సేకరించకూడదు? కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వాలన్నారు.
దేశంలో బీసీలు ఎంతమంది ఉన్నారో ఖచ్చితమైన లెక్కలు లేకుండా బీసీల కోసం సమర్థవంతమైన సంక్షేమ, అభివృద్ధి విధానాలను ఎలా రూపొందిస్తారు? అని మంత్రి ప్రశ్నించారు. జనాభాలో తమ వాటా ఎంత ఉందో తెలియకుండా విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాల్లో న్యాయమైన వాటా ఎలా కల్పిస్తారు? అని ప్రశ్నించారు. "మేమెంతో మాకంతా" అనే నినాదాన్ని నిజం చేయాలంటే ప్రతి సామాజిక వర్గానికి సంబంధించిన ఖచ్చితమైన జనాభా గణాంకాలు ఉండాలన్నారు
బీసీ/ఓబీసీ కుల గణనను ఓపెన్ విధానంలో కాకుండా, శాస్త్రీయంగా, స్పష్టంగా, డ్రాప్డౌన్ విధానం ద్వారా నిర్వహించాలని కోరారు. ఓపెన్ విధానంలో కులాల పేర్ల నమోదులో తప్పులు, భిన్నమైన పేర్లు, స్పెల్లింగ్ మార్పులు, ఉపకులాల కారణంగా గణాంకాల్లో వ్యత్యాసాలు వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకే తెలంగాణలో నిర్వహించిన సర్వే తరహాలో స్పష్టమైన కేటగిరీలు, శాస్త్రీయ పద్ధతులతో కుల గణన చేపట్టాలన్నారు. ఈ అంశంపై లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసి బీసీ/ఓబీసీల కుల గణనపై స్పష్టత కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే దేశానికి ఆదర్శంగా నిలిచే విధంగా సామాజిక న్యాయం కోసం కుల సర్వే నిర్వహించి ఫలితాలను ప్రజలకు అందించింది. ఇప్పుడు అదే విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. 2027 జనగణనలో బీసీ/ఓబీసీ కుల గణనను చేర్చడం ద్వారా మాత్రమే దేశంలోని బీసీల వాస్తవ జనాభా, సామాజిక- ఆర్థిక స్థితిగతులు, వారి అవసరాలు స్పష్టంగా తెలుస్తాయన్నారు. 50 శాతం రిజర్వేషన్ పరిమితిని అధిగమించాలన్నా, బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన న్యాయం చేయాలన్నా ప్రామాణిక కుల జనాభా గణాంకాలు తప్పనిసరి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
"బీసీల జనాభా లెక్కించండి బీసీలకు న్యాయం చేయండి" అనే డిమాండ్తో కేంద్ర ప్రభుత్వం 2027 జనగణన ప్రశ్నావళిలో బీసీ/ఓబీసీ కుల గణనను చేర్చాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు.

# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్

హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 11:
డిసెంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం సచివాలయంలో సమీక్షించారు. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈ అంతర్జాతీయ సదస్సు విజయవంతం కావడానికి సంబంధిత అన్ని శాఖలు, కమిటీలు పకడ్బందీ ప్రణాళికతో ముందస్తు సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.సమీక్ష సమావేశంలో ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులు, ఆహ్వానితులతో ముందుగానే సమగ్రంగా సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఆహ్వానాలను ముందుగానే పంపడంతో పాటు ప్రతినిధుల ప్రయాణం, వసతి, రవాణా, భద్రత తదితర అవసరాలను సజావుగా ఏర్పాటు చేసేందుకు వారితో తగినంత ముందుగానే సంప్రదింపులు జరపాలని అధికారులను ఆదేశించారు.గ్లోబల్ సమ్మిట్కు సంబంధించిన అడ్వైజరీ బోర్డు, సెక్టోరల్ ఎగ్జిక్యూటివ్ బోర్డు కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించేలా ఈ నెలాఖరులోగా న్యూఢిల్లీలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని పెట్టుబడి



అవకాశాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానం, కీలక రంగాలు, సమ్మిట్కు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వ దార్శనికతను ప్రధానంగా ప్రదర్శించాలని పేర్కొన్నారు.వేదిక కమిటీ, మీడియా కమిటీ, హాస్పిటాలిటీ కమిటీ చేపడుతున్న ఏర్పాట్లను ప్రధాన కార్యదర్శి విపులంగా సమీక్షించారు. ఆయా కమిటీలు ఇప్పటివరకు సాధించిన పురోగతిని తెలుసుకొని, మిగిలిన ఏర్పాట్లను పూర్తి చేసేందుకు నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించాలని సూచించారు.వేదిక కమిటీ ఏర్పాట్లను సమీక్షిస్తూ దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు పాల్గొనే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని సమ్మిట్ వేదిక వద్ద అవసరమైన మౌలిక వసతులు, లాజిస్టిక్స్కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా ప్రణాళిక చేయాలని అధికారులను ఆదేశించారు.సమ్మిట్కు సంబంధించి సమగ్ర సమాచార, ప్రచార వ్యూహాన్ని సిద్ధం చేయాలని మీడియా కమిటీని ఆదేశించారు. సదస్సు వివరాలు, ఫలితాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా ద్వారా సమర్థవంతమైన ప్రచారం నిర్వహించడం అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.ప్రతినిధులకు స్వాగతం, వసతి, రవాణా తదితర ఆతిథ్య ఏర్పాట్లు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని హాస్పిటాలిటీ కమిటీకి సూచించారు.అన్ని ఏర్పాట్ల అమలు, పరీక్షలు, తుది రూపకల్పనకు తగిన సమయం ఉండేలా టెండర్ల ప్రక్రియను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు.అన్ని శాఖలు, కమిటీలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిర్దిష్ట కాలపరిమితిలో పనులను పూర్తి చేయాలని, ఏర్పాట్ల పురోగతిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. పెట్టుబడులు, ఆవిష్కరణలు, భాగస్వామ్యాలు, ఆర్థిక వృద్ధికి తెలంగాణను ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రాధాన్య గమ్యస్థానంగా చాటిచెప్పే ప్రధాన వేదికగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026ను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్తో పాటు సంబంధిత కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన చిన్నారిని గంట వ్యవధిలో గుర్తించిన జీడిమెట్ల పోలీసులు

హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 11:
ఈరోజు శ్రీమతి సరితా పాండే, భర్త పింటు పాండే జీడిమెట్ల పోలీస్ స్టేషన్కు వచ్చి, తన 9 సంవత్సరాల కుమార్తె లక్ష్మీ పాండే నిన్న మధ్యాహ్నం సుమారు 12 గంటల నుండి ఇంటి నుండి తప్పిపోయి కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు.
ఫిర్యాదు అందుకున్న వెంటనే జీడిమెట్ల పోలీస్ సిబ్బంది తక్షణమే స్పందించి, పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల సహాయంతో చిన్నారి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. పోలీసుల నిరంతర ప్రయత్నాల ఫలితంగా, కేవలం గంట వ్యవధిలోనే చిన్నారి లక్ష్మీ పాండేను గుర్తించి క్షేమంగా ఆమె తల్లి సరితా పాండేకు అప్పగించారు.




తన కుమార్తెను అతి తక్కువ సమయంలో పోలీసుల సహాయంతో తిరిగి పొందడంతో సరితా పాండే ఆనందం వ్యక్తం చేస్తూ, జీడిమెట్ల పోలీస్ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
జీడిమెట్ల పోలీసుల తక్షణ స్పందన, సేవా భావం మరియు సమర్థవంతమైన పోలీసింగ్కు అభినందనలు.

## రూపాయి భారం లేకుండా ఉద్యోగులకు కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా

**రాష్ట్రంలో 12.91 లక్షల మందికి లబ్ధి.. జీవో 77 ద్వారా అమలు**
**ఇప్పటికే 89 మంది ఉద్యోగ కుటుంబాలకు ప్రమాద బీమా అందించాం**
**శాసనమండలిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**




హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 11 :
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ మరియు అవుట్సోర్సింగ్ సిబ్బంది సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమగ్రంగా సమాధానమిచ్చారు. ఖజానాపై గానీ, ఉద్యోగుల వేతనాలపై గానీ ఒక్క రూపాయి భారం పడకుండా, మానవీయ కోణంలో దేశంలోనే తొలిసారిగా రూ. కోటి దాకా ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఒక్క రూపాయి ప్రీమియం లేకుండానే బీమా:
??"ఉద్యోగికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడుతుంది. అటువంటి కుటుంబాలకు జీవితకాల భరోసా కల్పించాలనే ఆలోచనతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చాం" అని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రతి నెలా బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లిస్తున్నందున, బ్యాంకర్లతో చర్చించి వారి వ్యాపార పురోగతికి అనుగుణంగా ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నామని వెల్లడించారు. అందుకోసమే ప్రభుత్వం 16 ప్రముఖ బ్యాంకులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ఈ మేరకు ఆర్థిక శాఖ జీవో నంబర్ 77 ను జారీ చేసిందని వివరించారు.
?89 క్లెయిమ్ల పరిష్కారం
??ఈ పథకం ద్వారా ఇప్పటికే 89 ఉద్యోగ కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారాన్ని అందించినట్లు తెలిపారు. ఇందులో ?సింగరేణిలో 50, ?విద్యుత్ శాఖ (ట్రాన్స్కో, జెన్కో, ం++జుచీజూ) ఉద్యోగులు 15, ?వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు 24 మంది ఉన్నారు.
?రూ. 2.20 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు ఎయిర్ యాక్సిడెంట్ కవరేజ్
??బ్యాంకులు అందించే శాలరీ మరియు పెన్షన్ అకౌంట్ ప్యాకేజీల ఆధారంగా బీమా ప్రయోజనాలు వర్తిస్తాయని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రమాదవశాత్తు మరణం, శాశ్వత వైకల్యం వంటి సందర్భాల్లో ఉచిత బీమా వర్తిస్తుందన్నారు. అంతేకాకుండా విమాన ప్రమాదంలో మరణిస్తే రూ. 2.20 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు కవరేజ్ లభిస్తుందని, సాధారణ ప్రమాద మరణానికి కూడా కొన్ని కేటగిరీల్లో రూ. 1.50 కోట్ల కంటే ఎక్కువ బీమా అందుతుందని స్పష్టం చేశారు. 12.91 లక్షల మందికి ప్రయోజనం
?రాష్ట్రంలో మొత్తం 12,91,046 మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల వ్యవస్థకు ఈ పథకం వర్తిస్తుందని వెల్లడించారు. ఇందులో 5,18,293 మంది రెగ్యులర్ ప్రభుత్వ సిబ్బంది (3,58,138 మంది రెగ్యులర్ ఉద్యోగులు, 29,900 మంది గ్రాంట్-ఇన్-ఎయిడ్, 4,328 మంది యూనివర్సిటీ సిబ్బంది, 8,716 మంది ఇతర సంస్థల సిబ్బంది, 1,17,211 మంది కార్పొరేషన్లు/పిఎస్యూ ఉద్యోగులు) ఉన్నారు. అలాగే 5,00,158 మంది తాత్కాలిక సిబ్బంది (85,255 మంది కాంట్రాక్ట్ సిబ్బంది, 49,396 మంది గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లు, 1,32,798 మంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, 15,762 మంది డైలీ వేజెస్ సిబ్బంది, 2,16,947 మంది గౌరవవేతనం వర్కర్లు) మరియు 2,72,615 మంది పెన్షనర్లు (1,58,540 మంది సర్వీస్ పెన్షనర్లు, 1,10,976 మంది ఫ్యామిలీ పెన్షనర్లు కేటగిరీ-1, 1,846 మంది కేటగిరీ-2 పెన్షనర్లు, 1,253 మంది ప్రొవిజనల్ పెన్షనర్లు) కవర్ అవుతారని వివరించారు. ఈ పథకాన్ని తొలుత ఫిబ్రవరి 2024లో సింగరేణి ఉద్యోగులకు, ఆ తర్వాత జూన్ 2024 నుంచి విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రారంభించి, ప్రస్తుతం రాష్ట్రంలోని కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటు అందరికీ వర్తింపజేశామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని శాఖల అధిపతులకు, కార్యదర్శులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని సభకు తెలిపారు

## ప్రభుత్వ రంగ బ్యాంకులను బలోపేతం చేయాలి

**-యూఎఫ్బీయూ**




హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 11:
ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలులో జాప్యాన్ని నిరసిస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్బీయూ) పిలుపు మేరకు దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేపట్టారు. యుఎఫ్బీయూ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ , కె. ఆంజనేయ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమ్మెలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,500 మంది ఉద్యోగులు పాల్గొన్నట్లు తెలిపారు. కోఠి లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలు, బ్యాంకింగ్ రంగంలో ఖాళీ పోస్టుల భర్తీ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం తదితర డిమాండ్లను ప్రభుత్వం, బ్యాంకు యాజమాన్యాలు పరిష్కరించాలని కోరారు. బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగులపై పనిభారం పెరుగుతోందని, సిబ్బంది కొరతతో ఖాతాదారులకు సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను బలోపేతం చేయాలని, ప్రైవేటీకరణ ప్రయత్నాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగంలో ప్రతిపాదిత పనితీరు ఆధారిత ప్రోత్సాహక విధానం (పీఎల్ఐ)పై ఉద్యోగ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఉద్యోగుల మధ్య విభజనకు దారితీసే విధానాలను అమలు చేయవద్దని కోరాయి. బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగులు, అధికారుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన వివిధ సమస్యలపై చర్చించేందుకు సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమావేశాలు నిర్వహించనున్నట్లు యూఎఫ్బీయూ ప్రకటించింది. సమస్యలు పరిష్కారం కాకపోతే తదుపరి ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలిపింది. ఈ కార్యక్రమం లో ఏఐబిఈఏ రాంబాబు, ఎన్ సి బి ఈ ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్, శాండిల్య, వెంకటరామయ్య తదితరులు పాల్గొని

# అలరించిన 'కార్విన్' కుటుంబ సందడి సంగీత విభావరి







**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11:** స్వరఝురి భువన భాస్కర సంగీత సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'సీజన్--137 కార్యక్రమంలో భాగంగా 'కార్విన్ కుటుంబ సందడి సినీ సంగీత విభావరి' చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా మారుతి కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా గాయకుడు కెవి. నాగేశ్వరరావు పలు మధుర గీతాలను ఆలపించి సంగీతాభిమానులను అలరించారు. సంగీతం, సాహిత్యానికి ప్రోత్సాహం అందించడంతో పాటు గాయకులకు వేదిక కల్పించాలనే లక్ష్యంతో స్వరఝురి భువన భాస్కర సంగీత సాహిత్య సేవా సమితి నిరంతరం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సంగీతాభిమానులు, కళాకారులు, పలువురు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఆంధ్రనాట్యం నృత్య ప్రదర్శన





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11:** పద్మశ్రీ గురు డాక్టర్ నటరాజ రామకృష్ణ దివ్య ఆశీస్సులతో "లాస్య రంజని" ఆధ్వర్యంలో ఆంధ్రనాట్యం నృత్య ప్రదర్శన చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో నిర్వహించారు. ఈ సందర్భంగా రేఖ గరిషకుర్తి శిష్యులు "ఆలయ, ఆస్థాన నర్తనం" అంశాలతో ఆంధ్రనాట్యం విశిష్టతను ప్రతిబింబించేలా ప్రత్యేక నృత్యావిష్కరణలు ప్రదర్శించారు. భారతీయ సాంప్రదాయ నృత్యరంగంలో ఆంధ్రనాట్యానికి ఉన్న ప్రత్యేక స్థానాన్ని ప్రేక్షకులకు చేరువ చేసేలా ఈ ప్రదర్శనను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. సాంప్రదాయ కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా కార్యక్రమానికి నిర్వహించామని తెలిపారు.

## తెలుగు సాహితీ జగత్తులో విశ్వనాథ సత్యనారాయణ ఓ వెలుగురేఖ










**ప్రముఖ హాస్యావధాని, జర్నలిస్టు శంకర నారాయణ**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 11:** ఆధునిక తెలుగు సాహితీ జగత్తులో కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఓ వెలుగురేఖ అని ప్రముఖ హాస్యావధాని, జర్నలిస్టు శంకర నారాయణ అన్నారు.

శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికపై గానసభ నిర్వహిస్తున్న 'ఎందరో మహానుభావులు' కార్యక్రమ పరంపరలో భాగంగా, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'విశ్వనాథ సత్యనారాయణ యాదిలో' పేరిట ఆయన జయంతి సమావేశాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర నారాయణ మాట్లాడుతూ, విశ్వనాథ సత్యనారాయణ తెలుగు సాహిత్యంలో 'సాహితీ భీష్ముడు'గా విశిష్ట స్థానం సంపాదించారని పేర్కొన్నారు. ఆయన స్పృశించని తెలుగు సాహితీ ప్రక్రియ దాదాపుగా లేదని, కవిత్వం, నవల, నాటకం, కథ, విమర్శ తదితర అనేక ప్రక్రియల్లో అపారమైన సాహిత్య సంపదను అందించారని అన్నారు.

విశ్వనాథ సత్యనారాయణ రచించిన బృహత్ నవల 'వేయిపడగలు'ను మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు హిందీలో 'సహస్రఫణ్' పేరుతో అనువదించి జాతీయ స్థాయిలో తెలుగు సాహిత్యానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని గుర్తు చేశారు.

తెలుగు సాహిత్యంలో జ్ఞానపీఠ పురస్కారం అందుకున్న వారిలో విశ్వనాథ సత్యనారాయణ తొలి గ్రహీతగా నిలిచారని తెలిపారు. ఆయన రచనలు తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని భావితరాలకు అందించే చిరస్థాయి సాహిత్య సంపదగా నిలిచాయని పేర్కొన్నారు.

గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాయకుడు భూపతి కృష్ణకుమార్, గాయని రాధారాణి, మల్లెల వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# నాట్య, సంగీత గురువులకు 'బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' అవార్డులు









**రవీంద్ర భారతిలో శాస్త్రీయ నృత్య, సంగీత వేడుకలు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 11:** ఉపాధ్యాయ దినోత్సవం, వినాయక చవితి పండుగలను పురస్కరించుకుని 'జై జవాన్--జై కిసాన్--జై కళాకార్' సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలోని ప్రధాన వేదికపై శాస్త్రీయ నృత్య, సంగీత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంద మందికి పైగా కళాకారులు తమ సంగీత, నృత్య ప్రదర్శనలతో ఆహూతులను ఆకట్టుకున్నారు.

ప్రత్యక్షంగా వేదికపైనే కాకుండా సామాజిక మాధ్యమాల ద్వారా దూర ప్రాంతాలకు చెందిన కళాకారులు కూడా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. గురువులు చండీ ప్రసన్న, కొండపల్లి నవ్యభారతి, రిధి బిల్లకంటి, కె. పూర్ణసాయి, లలిత జ్యోతిర్మయి, ఐశ్వర్య, జ్ఞానేశ్వరి, శ్రీకాంత్ గౌడ్, నిర్మల విశ్వేశ్వరరావు, నాగశేఖర్, రవికుమార్ తదితరుల శిష్యులు వివిధ నృత్య, సంగీత ప్రదర్శనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ మాట్లాడుతూ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఇచ్చిన 'జై జవాన్--జై కిసాన్' నినాదానికి సంస్థ అధ్యక్షుడు రమణారావు 'జై కళాకార్'ను జోడించి సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేయడం విశేషమన్నారు. దేశ రక్షణకు జవాను, దేశానికి అన్నం అందించే కిసాన్ ఎంత అవసరమో, దేశ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కళాకారుడు కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. భారతీయ పండుగలు, ప్రత్యేక సందర్భాలను పురస్కరించుకుని రమణారావు తమ సంస్థ ద్వారా కళా ప్రదర్శనలు నిర్వహిస్తూ కళాకారులకు వేదిక కల్పించడం అభినందనీయమన్నారు.

కార్యక్రమంలో తమ శిష్యులతో ప్రదర్శనలు నిర్వహించిన నాట్య, సంగీత గురువులకు సంస్థ అధ్యక్షుడు రమణారావు 'బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' అవార్డులను ప్రకటించారు. ఈ సందర్భంగా సీనియర్ నాట్య గురువు నిర్మల విశ్వేశ్వరరావును ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో సంఖ్యాశాస్త్రవేత్త దైవజ్ఞ శర్మతో పాటు పలువురు కళాకారులు, గురువులు, కళాభిమానులు పాల్గొన్నారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136